




# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

31-5-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 262

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## జిందాల్ తరహాలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు

సాంకేతికతో సాధ్యాసాధ్యాలను పరిశీలించండి

గోదావరి కాలుష్యాన్ని తొలగించేందుకు యత్నం

పల్నాడులో పర్యటించి జిందాల్ ప్లాంట్‌ను పరిశీలించిన పవన్

**పల్నాడు,ప్రభాత సూర్య** జిందాల్ పరిశ్రమ తరహాలోనే గోదావరి నదీ కాలుష్యాన్ని అరికట్టేందుకు సాంకేతికతను ఎలా అనుసంధానం చేయవచ్చో పరిశీలించాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు.



2లో

## గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట

నిబంధనలపై అమెరికా యూటర్న్

**వాషింగ్టన్,ప్రభాత సూర్య** శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది.



2లో

## పట్టణ పేదలకు పెద్దన్నరేవంత్ రెడ్డి కానుక

తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం

ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక

పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు

ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి



## ఆయన పేమెంట్ కోటాలో సీఎం గద్దెనెక్కారు..

కాంగ్రెస్‌ను బొందపెట్టేందుకు ప్రజలు సిద్ధం

చిన్న కాంట్రాక్టర్లను ముంచుతున్న జీవో 17ను రద్దు చేయాలి... బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే 50 వేల మందిని కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దుతాం

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్ల జేఏసీ మహాధర్నాలో కేటీఆర్

2లో

## మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పుకుంటా

లేకుంటే బిఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా

రైతుల ముసుగులో లబ్ధికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు

ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం

కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం

హరీషా÷– రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు

మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు.



2లో



## బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్

తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తతల మధ్య బాల్క సుమన్ అరెస్ట్

పోలీసులను అడ్డుకుని, నినాదాలు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు

ఇది కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపేనన్న బాల్క సుమన్

2లో

## ధవళేశ్వరం ఆయకట్టు రైతులకు శుభవార్త

నేటినుంచి నీటి విడుదలకు నిర్ణయం

నీటిపారుదల సలహామండలి భేటీలో నిర్ణయం

మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి

**కాకినాడ,మే ప్రభాత సూర్య :** మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని

## ఈసారి రుతుపవనాలకు ఎల్ నినో దెబ్బ

### ఐఎండీ తాజా నివేదిక

ఈ ఏడాది దేశంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం

ఎల్ నినో ప్రభావమే కారణమని వెల్లడించిన వాతావరణ శాఖ

కేరళలో జూన్‌లోనూ వర్షాలు తక్కువగానే ఉంటాయని అంచనా

ఢిల్లీ, రాజస్థాన్‌లో ఆకస్మిక వర్షాలతో చల్లబడిన వాతావరణం

ఢిల్లీలో జూన్ 4 వరకు వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని వెల్లడి



2లో

## కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

3న ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం

డికెను సిఎల్‌పి నేతగా ప్రతిపాదించిన సిద్ధరామయ్య

నాయకత్వ మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్

## డీల్‌పై సంతకానికి ట్రంప్ నో

ఒప్పందంలో కొన్ని అంశాల పట్ల అసంతృప్తి

సంతకం చేయకుండానే సిచ్యుయేషన్ రూమ్ బయటకు..



వాషింగ్టన్: అమెరికా, ఇరాన్‌ల మధ్య మళ్లీ యుద్ధ జ్వాలలు మొదలవుతాయా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణను మరో 60 రోజులపాటు పొడిగించేందుకు, హార్ముజ్‌లో స్వేచ్ఛాయుత నౌకాయానానికి

2లో

## మేనల్లుడిపై దాడి... బీజేపీపై మమతా బెనర్జీ ఆగ్రహం

టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీపై సోనార్‌పూర్‌లో దాడి

దాడికి బీజేపీ ప్రభుత్వమే కారణమన్న మమత బెనర్జీ

పాలకులు హంతకులుగా మారారని తీవ్ర వ్యాఖ్య

ఈ దాడిని ఖండించిన కాంగ్రెస్, ఎస్పీ అధినేతలు

పోలీస్ భద్రత లేకపోవడంపై విపక్షాల విమర్శలు

పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాల జిల్లా సోనార్‌పూర్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ ఎంపీ అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని టీఎంసీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా ఆరోపించారు. శనివారం సాయంత్రం మమతా బెనర్జీ సోషల్ మీడియాలో

2లో



# ఆయన పేమెంట్ కోటాలో సీఎం గద్దెనెక్కారు..

హైదరాబాద్,మే30(ఆర్ఎన్ఎ): దేశంలో నీట్ పరీక్షల అక్రమాలపై రేగిన వివాదం ఇంకా చల్లబడకముందే, భారతీయ విద్యా వ్యవస్థ ప్రతిష్టను మరింత మసకబారుస్తూ సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల వివాదం తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవలే విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో డిజిటల్ మూల్యాంకనం లోపాల కారణంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ మార్కుల తారుమారు వ్యవహారం దేశవ్యాప్తంగా దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనలో ముంచెత్తింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. న్యాయం కోసం ఉధృతంగా పోరాడుతున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతును ప్రకటిస్తూ.. దేశ భవిష్యత్తును ఇలాంటి కుళ్ళిన, అసమర్థ వ్యవస్థల మీద ఎంతమాత్రం నిర్మించలేమని హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంలో గతంలో తెలంగాణను కుదిపేసిన ఒక చేదు జ్ఞాపకం మళ్లీ తెరపైకి వచ్చిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 2019లో తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాలను అస్తవ్యస్తం చేసి, పలువురు విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన 'గ్లోబరేనా' సంస్థే ఇప్పుడు కేవలం తన పేరును మార్చుకుని, సీబీఎస్ఈ నుంచి అంతకంటే పెద్ద కాంట్రాక్ట్‌ను దక్కించుకోవడం అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు. కేంద్ర బోర్డు నిర్లక్ష్యం వల్లే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇంత పెద్ద గందరగోళం నెలకొందని విమర్శించారు.

నాడు గ్లోబరేనా వ్యవహారంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిం చిందని కేటీఆర్ గుర్తుచేశారు. లోపాలను వెలికితీసేందుకు తక్షణమే ముగ్గురు నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తప్పు చేసిన సంబంధిత అధికారులను పదవుల నుంచి తక్షణమే తొలగించామని కేటీఆర్ వివరించారు. అంతేకాకుండా, బాధ్యురాలైన సదరు సంస్థపై కోర్టులో చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకున్నామని ప్రస్తావించారు. ఇంతటి చెడ్డ పేరు ఉన్న ఒక అసమర్థ సంస్థను సీబీఎస్ఈ బోర్డు ఎలా నమ్మిందని కేటీఆర్ ప్రశ్నించారు. కేవలం ఆ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకే బోర్డు తన నిబంధనలను పదే పదే మార్చిందని ఆయన ఆరోపించారు. ఒక చిన్న పేరు మార్పు పక్రియతో పాత తప్పులను దాచిపెట్టి, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో, భవిష్యత్తుతో ఆడుకోవడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. నిరుద్యోగం, పరీక్షల లీకేజీలు, తప్పుడు మూల్యాంకనాలతో దేశంలోని విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నారని, లక్షలాది మంది మానసిక క్షోభకు కారణమైన ఈ మార్కుల వివాదానికి కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి కచ్చితంగా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. బాధితులైన విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# డీల్‌పై సంతకానికి ట్రంప్ నో

ఉద్దేశించిన తాత్కాలిక ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయకపోవడమే ఇందుకు కారణం. ఈ పరిణామం పట్ల ప్రపంచదేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అమెరికా, ఇరాన్ ప్రతినిధులు సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపి తాత్కాలిక ఒప్పందాన్ని సిద్ధం చేశారు. దీన్ని పరిశీలించిన ట్రంప్ సంతకం చేసేందుకు నిరాకరించినట్లు సమాచారం. ఒప్పందంలో కొన్ని అంశాల పట్ల ఆయన సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. సిచ్యుయేషన్ రూమ్‌లో తన సలహాదారులతో చర్చించానని, ఇరాన్‌తో ఒప్పందంపై అతిత్వరలో తుది నిర్ణయం తీసుకుంటానని ట్రంప్ శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, డీల్‌పై సంతకం చేయకుండానే సిచ్యుయేషన్ రూమ్ నుంచి బయటకు వెళ్లిపోవడం గమనార్హం. ఇరాన్‌తో చేసుకొనే ఏ ఒప్పందమైనా అమెరికాకు లబ్ధి చేకూర్చేదిగా ఉండాలని ట్రంప్ భావిస్తున్నారని అమెరికా అధికార వర్గాలు చెబుతున్నాయి. పశ్చిమాసియాలో శాంతి సాధన కోసం డీల్ విషయంలో అమెరికాతో చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నారని ఇరాన్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇరాన్‌తో మళ్లీ యుద్ధానికి సిద్ధమేనని అమెరికా రక్షణ శాఖమంత్రి పీట్ హెగ్సెత్ వ్యాఖ్యానించడం గమనార్హం.

# ఈసారి రుతుపవనాలకు ఎల్ నినో దెబ్బ

దేశంలో 2026 నైరుతి రుతుపవనాలపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక అంచనాలను విడుదల చేసింది. ఈ ఏడాది కేరళ సహా దేశంలోని చాలా ప్రాంతాల్లో 'సాధారణం కంటే తక్కువ' వర్షపాతం నమోదవుతుందని శనివారం వెల్లడించింది. దీనికి ఎల్ నినో ప్రభావమే ప్రధాన కారణమని, ఇది దాని విచిత్రమైన లక్షణమని ఐఎండీ డైరెక్టర్ నీతా కే గోపాల్ తెలిపారు. ఆమె మాట్లాడుతూ, "వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈసారి రుతుపవనాల తీరు ఆశాజనకంగా లేదు. కేరళతో పాటు దేశంలోని చాలా ప్రాంతాల్లో వర్షపాతం సాధారణం కన్నా తక్కువగా ఉంటుంది" అని వివరించారు. ముఖ్యంగా కేరళలో జూన్ నెలలోనూ వర్షపాతం తక్కువగానే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. "రుతుపవనాల ఆగమనం తర్వాత, జూన్ 10 ప్రాంతంలో కొన్ని మంచి వర్షాలు పడవచ్చు. కానీ ఆ తర్వాత వర్షాలు తగ్గుముఖం పడతాయి. దీంతో నెల మొత్తం మీద వర్షపాతం తక్కువగానే నమోదవుతుంది" అని నీతా గోపాల్ తెలిపారు. ఎల్ నినో సంవత్సరంలో వర్షపాతం ఇలాగే అస్థిరంగా ఉంటుందని, కొన్నిసార్లు మంచి వర్షాలు కురిసి, ఆ తర్వాత పొడి వాతావరణం ఏర్పడుతుందని ఆమె అన్నారు. ఇదిలా ఉండగా, శనివారం సాయంత్రం ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉరుములు, బలమైన గాలులతో కూడిన వర్షం పలు ప్రాంతాలను ముంచెత్తింది. గత కొద్ది రోజులుగా నెలకొన్న తీవ్రమైన వేడి, ఉక్కపోత నుంచి ఈ వర్షం ప్రజలకు ఉపశమనం కలిగించింది. జూన్ 4 వరకు ఢిల్లీలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని ఐఎండీ అంచనా వేసింది. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ వాతావరణంలో మార్పులు కనిపించాయి.

# మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ది కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు.

# మేనల్లుడిపై దాడి... బీజేపీపై మమతా బెనర్జీ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

స్పందిస్తూ, "పాలకులు హంతకులుగా మారారు. బీజేపీ సిగ్గుపడాలి" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడికి సంబంధించిన వీడియోను కూడా ఆమె తన పోస్టులో పంచుకున్నారు. ఎన్నికల హింసలో ప్రాణాలు కోల్పోయిన సంజూ కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన అభిషేక్‌పై బీజేపీ మద్దతు ఉన్న దుండగులు దాడికి పాల్పడ్డారని టీఎంసీ ఆరోపించింది. ఈ దాడిని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నేతకు ఉద్దేశపూర్వకంగానే సరైన పోలీస్ భద్రత కల్పించలేదని, ఇది బీజేపీ ప్రతీకార రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రతిపక్ష నేతలకు భద్రత కల్పించాలని, ఇలాంటి దాడులను నివారించాలని ఆయన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యూపీ ప్రతిపక్ష నేత అఖిలేష్ యాదవ్ కూడా ఈ ఘటనపై స్పందించారు. టీఎంసీ కీలక నేతపై జరిగిన ఈ దాడి, బెంగాల్‌లోని బీజేపీ ప్రభుత్వం ద్వేషపూరిత, హింసాత్మక రాజకీయాలు మాత్రమే చేయగలదని నిరూపించిందన్నారు. సున్నితమైన వాతావరణంలో పోలీసుల గైర్హాజరు వెనుక పెద్ద కుట్ర ఉందని ఆయన ఆరోపించారు.

# కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్‌పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్‌పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్‌పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అదికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు పక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.

# పట్టణ పేదలకు పెద్దన్నరేవంత్ రెడ్డి కానుక

హైదరాబాద్: పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30-40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని , ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మూడు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు.

# గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట

ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రకటించింది. తాత్కాలిక వీసాలపై ఉన్నవారు గ్రీన్ కార్డ్ పొందాలంటే తమ స్వదేశంలోనే దరఖాస్తు చేసుకోవాలని గత వారం అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ప్రకటనతో హెచ్1బీ వీసాదారులు, విదేశీ విద్యార్థులు, తాత్కాలిక ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై తాజాగా డీహెచ్ఎస్ వివరణ ఇచ్చింది. ఈ నిబంధన ఎప్పట్నుంచో ఉందని, ఇమిగ్రేషన్ అధికారులకు తమ విచక్షణాధికారాన్ని గుర్తు చేయడానికే గత వారం తాము మార్గదర్శకాలు విడుదల చేశామని తెలిపింది. రఖాస్తుదారుడి పరిస్థితులు, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ ప్రయోజనాల వంటి అంశాలను పరిశీలించి అతడు అమెరికాలో ఉండాలా, స్వదేశానికి వెళ్లాలా అనే విషయంపై ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని డీహెచ్ఎస్ తెలిపింది (ఉస॥ని అజీసట ఖసనీఇ।బబ). ప్రత్యేకించి అమెరికా ఆర్థిక వ్యవస్థకు మేలు చేసే లేదా జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన ఉద్యోగాల్లో ఉన్నవారికి మినహాయింపులు లభించే అవకాశం ఉందని యూఎస్‌సీఐఎస్ ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది.

# ధవళేశ్వరం ఆయకట్టు రైతులకు శుభవార్త

నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధం అవుతున్నందన నీటిని విడుదల చేస్తామని అన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. ఈ మేరకు నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## జిందాల్ తరహాలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు

నదీ పరీవాహక ప్రాంతాల్లో చెత్తను వేరు చేసి, దాన్ని విద్యుత్ తయారీకి ఉపయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్రంలో రోజూ ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా మరిన్ని 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పల్నాడు జిల్లా కొండవీడు పరిధిలోని జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో చెత్తను సేకరించడం దగ్గర నుంచి బాయిలర్‌లో అది బూడిదగా మారే వరకూ.. పక్రియను ఆసక్తిగా పరిశీలించారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ విధానంపై ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు, ఎ÷-లాంట్ నిర్వాహకులకు ఉప ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన 'ఇండోర్ మోడల్' తరహాలో చెత్తను పద్ధతిగా, పారదర్శకంగా వేరు చేసేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు.. ప్లాంట్ అధికారులు ఉప ముఖ్యమంత్రికి అంతర్జాతీయ, జాతీయ స్థాయి గణాంకాలను వివరించారు.

# బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్

తనను జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ నిర్ణయించారని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. అరెస్ట్‌కు ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తనపై రాజకీయ కక్ష సాధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తనపై 250కి పైగా కేసులు పెట్టారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే తరహాలో వేధిస్తోందని అన్నారు.రాష్ట్రంలో ఎమర్జెన్సీ తరహా పాలన సాగుతోందని విమర్శించారు. సింగరేణిలో వందల కోట్ల రూపాయల అవినీతి జరుగుతోందని ఆరోపించారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని, పోలీసుల విచారణకు పూర్తిగా సహకరిస్తానని చెబుతూనే, నేతలను విచారణ పేరుతో వేధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. తాను ఎక్కడకూ పారిపోలేదని, పార్టీ కార్యక్రమంలోనే ఉన్నానని తెలిపారు.

**అరెస్టు సమయంలో ఉద్రిక్తత**

బాల్క సుమన్ అరెస్టు చేసే సమయంలో హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం కనిపించింది. అరెస్ట్‌ను బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకించడంతో పార్టీ కార్యాలయం వద్ద గందరగోళం ఏర్పడింది. బాల్క సుమన్ తెలంగాణ భవన్‌లో ఉన్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అయితే, పోలీసులు లోపలికి వస్తుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# తల్లిదండ్రులు గురువులు ప్రత్యక్ష దైవాలు

## ఆచార్య రమేష్ గురూజీ, రవీందర్ బాపూజీల ఆధ్వర్యంలో "పాదపూజ"





**సంస్థాన్ నారాయణపురం, మే 30(ప్రభాత సూర్య ):** తల్లి, తండ్రి, గురువు, అతిథి ప్రత్యక్ష దైవాలని యోగ రత్న ఆచార్య రమేష్ గురూజీ తెలిపారు. వారిని పూజించాలని, వారి ఆశీస్సులు పొందాలని సూచించారు. సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టల మధ్యనున్న బ్రీత్ మౌంటెయిన్ రిట్రీట్ సెంటర్ (అరబిందో ఆశ్రమం) లో ఆచార్య రవీందర్ బాపూజీ ఆధ్వర్యంలో పిల్లల కోసం నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో భాగంగా "పాదపూజ" ఉత్సవం శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. వేసవి శిబిరంలో పాల్గొన్న పిల్లల తల్లిదండ్రులను ఈ వేడుకకు ఆహ్వానించారు. తల్లిదండ్రులే కనిపించే దైవాలని భావించి పిల్లలు వారి తల్లిదండ్రుల పాదాలను వివిధ నదుల నుంచి తెచ్చిన జలాలతో కడిగారు. పసుపు కుంకుమలతో వారి పాదాలను అలంకరించారు. పూలమాలలను తల్లిదండ్రుల మెడలో వేసి చేతులు జోడించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. తమ పిల్లల భక్తికి మెచ్చిన తల్లిదండ్రులు వారి తలలపై మంగళ అక్షతలు వేసి ఆశీర్వదించారు. చేతులు చాచి తమ గుండెలకు హత్తుకుని ఎప్పటికీ తోడునీడగా ఉంటామని తమ అభిమానాన్ని ప్రదర్శించారు. పిల్లల నోటికి పండ్లను తినిపించారు పిల్లలు సైతం తమ తల్లిదండ్రుల నోటికి పండ్లు తినిపించి ముద్దుల వర్షం కురిపించారు. తాము తెలిసి తెలియక ఇప్పటివరకు ఏమైనా తప్పులు చేసి ఉంటే క్షమించాలని తల్లిదండ్రులను పిల్లలు వేడుకున్నారు. ఇకనుంచి తల్లిదండ్రుల మాట వింటామని, వారి మార్గదర్శకత్వం లో నడుస్తామని, చివరి వరకు అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. భావోద్వేగా పూరితంగా కొనసాగిన పాదపూజ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు పిల్లలు అనిర్వచనీయమైన అనుభూతికి లోనయ్యారు. పాద పూజలో పాల్గొన్న తల్లిదండ్రులపై పిల్లలపై రవీందర్ బాపూజీ, రమేష్ గురూజీ, వెంకటేశ్వర బాపూజీ, శివకుమారి అమ్మ, వనజ లక్ష్మి అమ్మలు పుష్ప వర్షం కురిపించారు. అరబిందో ఆశ్రమం మేనేజర్ సలాం ఆజాద్ పాదపూజ ఉత్సవాన్ని పర్యవేక్షించారు.

**సంతోషంలో పిల్లలు**

సిద్ధ సమాధి యోగ గురువు ఆచార్య రవీందర్ బాపూజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో సూర్య నమస్కారాలు, యోగా, ధ్యానం సాధన చేయిస్తున్నారు. కొలనులో ఈత కొట్టడం, ప్రకృతిని ఆస్వాదిస్తూ గుట్టలపై ట్రెక్కింగ్ చేయడం, అడవి మార్గంలో నడవడం దినచర్య. సాహస క్రీడలు ఆడడం విలువిద్య నేర్చుకోవడం రెండు గుట్టల మధ్యన ఏర్పాటు చేసిన జీప్ లైన్ పై భయం లేకుండా తిరగడం, రాచకొండ లో రాజులు పరిపాలించిన కాలంలో నిర్మించిన కట్టడాలను సందర్శించి వాటి చరిత్ర అప్పటి సంస్కృతి అధ్యయనం చేయడం లాంటివి చేశారు. రసాయనాలు లేని ప్రకృతి సేద్యంతో పండించిన ఆహార పదార్థాలను భుజించారు. గిరిజనుల రైతుల జీవనశైలిని అధ్యయనం చేశారు. వన్యప్రాణులను ప్రత్యక్షంగా వీక్షించారు. పట్టణవాసానికి దూరంగా ప్రశాంతమైన ప్రకృతి మధ్య వేసవి శిబిరాన్ని ఆనందోత్సాహాలతో గడుపుతున్నారు.



## మాజీ ఎం పి పి పోకల శ్రీవిద్య రాజు కుటుంబని పరా మర్శించిన బిఆర్ స్ పార్టీ నాయకులు నల్లమోతు సిద్దార్థ

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మే 30)ప్రతినిధి :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మాడుగులపల్లి మాజీ ఎంపీపీ పోకల శ్రీవిద్యా రాజు కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం కోల్పోవద్దని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ప్రమాదం గురించి పూర్తి వివరాలు తెలుసుకున్న సిద్ధార్థ , శ్రీవిద్యా రాజు వారి బాబు త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అవసరమైన సమయంలో పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పొనుగోటి చొక్కారావు , మారుతి వెంకట్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని శ్రీవిద్యా రాజు కుటుంబ సభ్యులకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

## మండల కేంద్రంలోసిఐటియు 56వ. ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**మర్రిగూడ మే 30 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండల కేంద్రంలో పలు గ్రామాలలో సీఐటీయూ ఎగరవేయడం జరిగింది సిఐటియూ పోరాటాల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ముందుకెళ్తామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు కార్మిక ఐక్యతను వెలిగెత్తి చాటుతామని దోపిడి పీడన లేని కార్మిక వర్గ రాజ్యంపై పోరాటాలు చేస్తామని ఆయన అన్నారు ఈ దేశంలో కార్మిక రాజ్యం వచ్చినప్పుడే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు నరేంద్ర మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లురద్దుచేసి కార్మికులకు 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని ఆయన అన్నారు సమాన పనికి సమాన వేతనం అనేదానిపై కనీస వేతనం 26.వేల రూపాయలు ఇవ్వాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోబిల్డింగ్ వర్కర్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ మధ్యాహ్న భోజన కార్మికులు ఆటో యూనియన.కలిసి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది అట్లాగే మర్రిగూడ మండల కేంద్రంలో. సిఐటియు జెండా ఎగరవేయడం జరిగిందిఈ కార్యక్రమంలో సిఐటియు రైతు సంఘం మండల నాయకులు ఏరుకొండ రాఘవేంద్ర చేపూరి సుధాకర్ కొలుగూరి శీను రమావత్ రాజు నాయక్ మాడుగుల శ్రీను ఊరు పక్క వెంకటయ్య పోతరాజు కృష్ణయ్య ఊరు పక్క నరసింహ శంకర్ .పవన్ లింగం అనూష తదితరులు పాల్గొన్నారు

## బొమ్మకల్ మాజీ సర్పంచ్ మాతృమూర్తి మృతదేహానికి నివాళులర్పించిన

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లమోతు సిద్ధార్థ







**ప్రభాత సూర్య మాడుగులపల్లి (మే 30)ప్రతినిధి :** మాడుగులపల్లి మండలం బొమ్మకల్ గ్రామ మాజీ సర్పంచ్ చింతమల్ల జనార్ధన్ తల్లి వెంకమ్మ మరణ వార్త తెలుసుకుని, వారి పార్థివ దేహాన్ని సందర్శించిన బిఆర్ స్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ. ఈ సందర్భంగా పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం చింతమల్ల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకుని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, దివంగత వెంకమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మారుతి వెంకట్ రెడ్డి, చింతమల్ల మోహన్ ,నక్క సైదులు,పెరుమాళ్ళ వినయ్, బొమ్మకంటి మల్లేష్ నూకపంగా మనోజ్, గడ్డం కరుణాకర్ రెడ్డి,స్థానిక బిఆర్ స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని దివంగతురాలికి నివాళులు అర్పించారు.



## గాయపడిన మహిళా కార్మికురాలికి రూ.1.75 లక్షల నష్టపరిహారం అందజేత

**కూకట్ పల్లి,మే 30 (ప్రభాత సూర్య):**కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ హెచ్‌పీ రోడ్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న గాయత్రి ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న ఓ మహిళా కార్మికురాలు విధి నిర్వహణలో ఉండగా ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడింది. ఈ ప్రమాదంలో ఆమె కుడి చేయి రెండు వ్రేలులు తీవ్రంగా చితికిపోయాయి. ప్రమాదం అనంతరం సంస్థ యాజమాన్యం ఆమెకు వైద్య చికిత్స అందించినప్పటికీ, నష్టపరిహారం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కార్మికులు ఆరోపించారు. దీంతో తోటి కార్మికుల సూచన మేరకు బాధిత మహిళ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయాన్ని ఆశ్రయించి తన సమస్యను వివరించింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి, సంస్థ యాజమాన్యాన్ని కలిసి బాధిత కార్మికురాలికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం యాజమాన్యంతో పలు దఫాలుగా చర్చలు జరిపి, బాధితురాలికి నష్టపరిహారంగా రూ.1,75,000 అందించేలా ఒప్పించారు. దీంతో శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ బాధిత కార్మికురాలి కుటుంబ సభ్యులకు రూ.1,75,000 విలువైన చెక్కును అందజేసింది. తమకు న్యాయం జరిగేలా కృషి చేసిన కార్మిక నాయకుడు రవికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ చారి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ వి ఆర్ ఆధ్వర్యంలో ముగిసిన ఉచిత స్పోర్ట్స్ సమ్మర్ క్యాంపు



**మిర్యాలగూడ, మే 30:- (ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూకల చారిటబుల్ ట్రస్ట్, బిఎల్ఆర్ బ్రదర్స్, ఎన్వీఆర్ నిర్వహించిన స్పోర్ట్స్ సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం క్రీడాకారుల ఆటపాటలతో అట్టహాసంగా ఆహ్లాదంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. గత 20 రోజులుగా రోజురోజుకు చిన్నారులు పెద్ద సంఖ్యలో క్రీడా శిబిరంలో పాల్గొనేలా తల్లిదండ్రులు పిల్లను తీసుకు వచ్చారు. వేసవి సెలవులలో ఈ క్రీడా శిక్షణ తమ పిల్లలకు ఎంతో ఉపయోగపడిందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ముగింపు శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు, పలువురు అధికారులు, న్యాయవాదులు జిజేసి, వాకర్స్ అసోసియేషన్, ఎన్వీఆర్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొని ఎటువంటి నిస్వార్థంగా ఉచితంగా నెలరోజులపాటు రోజుకి 5,000 రూపాయల ఆహారం ఇస్తూ అదేవిధంగా 200 మందికి టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించిన వివిధ క్రీడల శిక్షణ ఇచ్చిన వారిని ఘనంగా సన్మానించారు క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇచ్చిన శిక్షకులను సన్మానించారు.



## జూన్ 3న జరిగే వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు జిల్లా మహాసభ జయప్రదం చేయండి లిజిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, నాగయ్య



**మిర్యాలగూడ ,మే 30 :-( ప్రభాత సూర్య):** తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే) ఐజేయు అనుబంధ సంఘం జూన్ 3న నకిరేకల్లో జరిగే నల్గొండ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జిల్లాఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గార్లపాటి కృష్ణారెడ్డి, కలిమెల నాగయ్యలు కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి అతిథిగృహంలో టీయూడబ్ల్యూజే సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా మహాసభకు నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రభాకర్ రెడ్డి హాజరు కానున్నారన్నారు. మహాసభకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని వారు కోరారు. జిల్లాలోని ప్రతి జర్నలిస్టు హక్కుల కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలం, ఇంటి నిర్మాణం, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులను అందిస్తామని ఇందుకోసం టీయూడబ్ల్యూజే యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ కార్యదర్శి ఎండి.అస్లాం, సీనియర్ నాయకులు పుప్పాల యాదగిరి, రంగా శ్రీనివాస్, నాగ చారి, బాలాజీరావు, శ్రీనివాస్ బండ వేణుగోపాల్ రెడ్డి రామకృష్ణ, అశోక్, వెంకన్న, రాచకొండ రమేష్, సునీల్ ఉన్నారు.



## శరవేగంగా ధాన్యం కొనుగోలు

**మర్రిగూడ మే 30 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలో వివిధ ధాన్యంకొనుగోలు కేంద్రాల్లో వేగంగా ధాన్యం కొనుగో జరుగుతున్నాయి గత మూడు రోజులుగా 12, 000 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి రామ్ రెడ్డి పల్లి ఏఎంసిగోదాంకు తరలించినట్టు మండల తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ తెలిపారు శనివారం రోజు ఏఎంసీ గోదాం పరిశీలించి వట్టిపల్లి, కొండూరు గ్రామంలో కొనుగోలు పూర్తి చేసినట్లు వచ్చే ఐదు రోజుల్లో మండలంలో అన్ని కొనుగోలు కేంద్రాలను కొనుగోలు పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రామదాస్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మేరీత యాదయ్య, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు

## పందుల స్వైర విహారం చర్యలు ఎక్కడ....



**ప్రభాత సూర్య చండూర్:** చండూరు మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలలో పందుల స్వైర విహారాన్ని తగ్గిస్తామని ఎంత చెప్పినా కూడా ఇప్పటివరకు తగ్గని పందుల బెడద పందుల విహారాలని తగ్గిస్తామని చెడు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఇప్పటివరకు చెప్పుకుంటూ వచ్చారు కానీ ఇప్పటివరకు కూడా ఆచరణకు రాలేదని కాలనీవాసులు వాపోతున్నారు చిన్నపిల్లలు వృద్ధులు ఉన్నారని ఎంత విన్నవించుకున్నా గాని ఇప్పటివరకు ఈ సమస్యపై పరిష్కారం దొరకలేదని పలు కాలనీవాసులు చెప్పుకొచ్చారు మా ఆరోగ్యాలపై ఆటలాడొద్దు మమ్మల్ని మా పిల్లల్ని కాపాడండి అని కాలనీవాసులు పేర్కొంటున్నారు ఇప్పటికైనా మున్సిపాలిటీ సిబ్బంది కానీ చైర్మన్ కానీ మా ఆరోగ్యాలపై దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశంని వివరణ కోరగా పందుల పెంపకం దారులని ఇప్పటికే పలుమార్లు పిలిచి మాట్లాడామని వారం రోజుల లోపు పందులను అన్నిటిని కూడా తీసుకొని వెళ్లాలని చెప్పామని మాకు వారం రోజులు సమయం కేటాయించాలని ఈ యొక్క పందుల బెడద నుంచి మీకు అందరికీ ఉపశమనం కలిగిస్తామని మున్సిపాలిటీ ప్రజలకు అందరికీ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు 99 రోజుల ప్రణాళికలో భాగంగా మీ ఇచ్చిన మాటని నిలబెట్టుకుంటాం అని చైర్మన్ తెలిపారు.

## మహిళ అదృశ్యం

**మిర్యాలగూడ మే 30:-**



**(ప్రభాత సూర్య):** ఈ నెల 24న ఉదయం 10 గంటల తరువాత తడకమళ్ళ గ్రామస్థురాలు రాపోలు స్వర్ణ మహిళా ఊళ్ళో కిరాణం షాప్ వద్దకు వెళ్ళి వస్తానని చెప్పి వెళ్ళి, తిరిగి ఇంటికి రాకుండా ఎటో వెళ్ళి తప్పిపోయినదని రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య శనివారం రాత్రి తెలిపారు. అప్పటి నుండి తప్పిపోయిన మహిళ గురించి చుట్టుప్రక్కల ప్రదేశాలు, భంధువుల ఇండ్ల వద్ద మొత్తం వెతికి వచ్చినా కాని ఆమె జాడ తెలియలేదని మహిళా ఎత్తు సుమారు 5', ఎరుపు రంగు తో పాటు పంజాబీ డ్రస్ ధరించి వున్నదన్నారు. ఆమె భర్త రాపోలు రాజు శనివారం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి ముమ్మరముగా దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712670189 ఎస్ఐ మిర్యాలగూడ రూరల్, 87126715151 సీఐలకు సమాచారం ఇవ్వాలని కోరార

## కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు

### ప్రజాఎక్కు మరమ్మత్తులపై ఎందుకీ తాత్సారం

### ప్రభుత్వం తీరుపై బండరు దత్తాత్రేయ విమర్శలు

పెద్దపల్లి: లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# సమాజన్ని చైతన్య పరిచే శక్తి సీఐటీయుకు ఉన్నది

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి



మిర్యాలగూడ, మే 30:-( ప్రభాత సూర్య) సమాజాన్ని చైతన్యపరిచి దశా దిశను చూపించే శక్తి సిఐటియుతోనే సాధ్యమాని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రంగారెడ్డి అన్నారు. శనివారం నాడు స్థానిక లేబర్ అడ్డ వద్దా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి కార్మిక జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కేవలం కార్మికుల వేతనాల పెంపు నియామకాల పరిరక్షణ కోసం మాత్రమే కాక కార్మిక వర్గాన్ని సమాజ మార్పు దిశగా చైతన్యపరిచే శక్తిగా ఎదిగిందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే ప్రైవేటీకరణ ప్రజా సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కార్పొరేటీకరణ ఉద్యోగ భద్రతను దెబ్బతీసే లేబర్ కోడ్లు వాటి నిబంధనలు కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ విధానాల ద్వారా కార్మిక వర్గాన్ని అసంఘటితగా మార్చే కుట్రలను సిఐటియు వ్యతిరేకిస్తుందన్నారు. వాటి సాధన కోసం నిరంతరం పోరాటం సాగిస్తుందన్నారు. దేశంలోని కార్మిక వర్గం మాత్రమే కాకుండా రైతాంగ, వ్యవసాయ, కార్మికులు అసంఘటిత రంగ శ్రామికులు తాడిత పీడిత ప్రజలకు ఒక పోరాట వేదికగా తీసుకురావడం కాలానుగుణంగా అవసరమన్నారు. దేశాన్ని కులం, మతం ప్రాతిపదికన పాలించే శక్తులకు ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్తారన్నారు. 70 లక్షల పైగా సభ్యత్వం కలిగిన సిఐటియు అత్యంత ప్రభావంత కార్మిక సంఘాలలో ఒకటిగా నిలబడిందని దాని పట్ల కార్మిక వర్గ విశ్వాసానికి నిదర్శనమన్నారు. దేశీయ స్థాయిలోనే కాక అంతర్జాతీయ కార్మిక ఉద్యమాల్లో సిఐటియు తనదైన ముద్ర వేసిందన్నారు. కార్యక్రమంలో సిఐటి యు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, రవినాయక్ మల్లయ్య లక్ష్మీనారాయణ నారాయణ ఎమ్మెస్ నాయుడు సయ్యద్ వెంకటయ్య భవన నిర్మాణ సంఘం జిల్లాఅధ్యక్షులు కేశవులు స్థానిక నాయకులు వల్లాల రవి సత్యనారాయణలు పాల్గొన్నారు.

# పెబ్బేరు మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో ప్రతిభ

**పెబ్బేరు 30 ప్రభాత సూర్య:** పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ ఒలంపియాడ్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నటువంటి అభివర్షిని తేజ కీబోర్డ్ పై స్వరాలు పలికించి గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో ప్రతిభ కనబరిచిందని మాస్టర్ మైండ్ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ . ఈర్ల దీన్నె లావణ్య. రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఐదు నెలల పాటు ఆన్లైన్ కీబోర్డ్ ప్లేయింగ్ క్లాసులో శిక్షణ పొందిది. ఫిబ్రవరి 2న హైదరాబాదులోని జురాసియన్ క్లబ్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో సామూహిక కీ బోర్డు ప్లే కార్యక్రమం జరిగింది. సుమారు 22 దేశాల నుంచి 2000 మంది కీ బోర్డు వాయిద్య కారులు పాల్గొని గంట పాటు నిర్విరామంగా కీ బోర్డులో సరళ స్వరాలు ప్లే చేసి స్వరాగాలు కల్పించడంతో 777 మంది ఎంపికయ్యారు. ఇందులో నలవాల అభివర్శిని తేజ చోటు దక్కించుకుంది. ఈరోజు హైదరాబాద్ గచ్చిబౌలి విక్టరీ ఆడిటోరియం లో ఏర్పాటుచేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు



అగస్తిన్ దండగి చేతుల మీదగా మెడల్స్ సర్టిఫికెట్ను పొందారు. మాస్టర్ మైండ్స్ స్కూల్ డైరెక్టర్ రంగారెడ్డి గారి చేతుల మీదుగా ఇట్టి విద్యార్థిని ఘనంగా సన్మానించి ,భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో అద్భుతమైనటువంటి విజయాలను సాధించి అగ్ర శిఖరాలను అధిరోహించాలని అభినందించారు. విద్యార్థిని ప్రోత్సహించిన తన తండ్రి టీవీ 5 రిపోర్టర్ ఎన్ విజయ్ కుమార్ ని అభినందించడం జరిగినది. ఇట్టి ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని ఆ విద్యార్థిని అభినందించారు

# తెలుగు రాష్ట్రాల్లో తగ్గని ఎండల తీవ్రత

### ఎల్‌నినోతో ఆలస్యం కానున్న రుతుపవనాలు



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఎండలకు తోడు, వడగాలులు కూడా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అడపాదడపా కొన్నిచోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడుతున్నా, మొత్తంగా ఎండలు మాత్రం శాంతించడం లేదు. రుతుపవానలు కూడా ఆలస్యం అవుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న 'సూపర్ ఎల్‌నినో' ప్రభావంతోజూన్ 1 నుంచి అక్టోబర్ వరకు నైరుతి సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు లేవని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో భిన్నవాతావరణం కొనసాగుతున్నది. తెల్లవారుజామున, రాత్రివేళలో వర్షం కురుస్తుండగా.. మిగతా సమయంలో ఎండలు దంచికొడుతున్నాయి. 17 జిల్లాల్లో 45 డిగ్రీలకుపై గా గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. మంచిర్యాల జిల్లా తాండూరులో అత్యధికంగా 46.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో 46.3 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 46.2 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లో వర్షపాతం కొద్దిగా ఆశించినస్థాయిలో ఉన్నప్పటికీ దేశంలోని ఇతర ప్రాంతాల్లో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఇది దేశవ్యాప్తంగా రుతుపవనాల విస్తరణపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది. వాతావరణంలో నెలకొన్న ఈ అనిశ్చితి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకొంటూ, పంటల ప్రణాళికలను రూపొందించుకోవాలని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. 2026 నైరుతి రుతుపవనాల కాలానికి సంబంధించిన తుది దీర్ఘకాలిక వాతావరణ అంచనాలను భారత వాతావరణ శాఖ విడుదల చేసింది. ఈ సీజన్‌లో తెలంగాణలో సాధారణం, అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్టు తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్‌తోపాటు మధ్య తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్టు వెల్లడించింది. ఈ వర్షాలు భూగర్భ జలవనరుల పునరుద్ధరణకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించింది. సంవత్సరం వానకాలం ఎల్‌నినో ప్రభావంతో 2018 మాదిరిగానే ఉంటుందని వాతావరణ నిపుణులు వెల్లడించారు. తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. 2025 సంవత్సరం మాదిరి వర్షాలను ఆశించవద్దని తెలంగాణ వెదర్‌మ్యాన్ సూచించారు. జూన్, జూలై నెలల్లో సాధారణ వర్షాలు ఉంటాయని, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణంకంటే తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని అంచనా వేశారు. అయినప్పటికీ.. 2014-15లా సాధారణ వర్షపాతం 905.4 మి.మీ. కురువాల్సి ఉండగా కేవలం 562.1 మి.మీ. కురిసినంత తీవ్రంగా ఉండకపోవచ్చని తెలిపారు. గత 5-6 సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం రుతుపవన వర్షాలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఏడాది దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్షాల లోటు తీవ్రంగా ఉంటుందని, మధ్య తెలంగాణలో మంచి వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు.

## హైబ్రిడ్ విధానంలో మహానాడు విజయవంతం

### కృషి చేసిన నేతలను అభినందించిన చంద్రబాబు

అమరావతి: తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే.. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపై, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహానాడులో ఆమోదించిన 33శాతం మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని అన్నారు.పారదర్శకంగా డీఎస్సీ నియామక పక్రియ

## డీఎస్సీ నిర్వహణపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

### విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టీకరణ

అమరావతి: డీఎస్సీ నిర్వహణపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ స్పష్టం చేశారు. డీఎస్సీ నియామక పక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు తెలిపారు. డీఎస్సీలో మెరిట్ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేశామని ఆయన పేర్కొన్నారు. మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ నియామక పక్రియకు రాష్ట్రవ్యాప్తంగా 3.36 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని శశిధర్ తెలిపారు. డీఎస్సీ నియామక పక్రియపై 226 కేసులు దాఖలైనప్పటికీ, కేవలం 148 రోజుల్లోనే నియామకాలను పూర్తి చేసి ప్రభుత్వం రికార్డు సృష్టించిందని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. 154 టీసీఎస్ అయాన్ (ఃఅఃూ తిక్షఔ) కేంద్రాల్లో విజయవంతంగా పరీక్షలను నిర్వహించినట్లు కోన శశిధర్ తెలిపారు. డీఎస్సీ ప్రశ్నాపత్రాన్ని ఎవరూ మానిప్యులేట్ చేయలేరని స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రం తయారీ నుంచి పరీక్ష నిర్వహణ వరకు పూర్తి స్థాయిలో భద్రతా ప్రమాణాలను పాటించినట్లు వివరించారు.

# ఫిర్యాదుదారులకు అందుబాటులో పోలీసులు

### పనితీరు మెరుగు పర్చుకుని సాగాలి

### టెక్నికల్ సేవల కోసం డిజిపి టెక్ టీమ్ ఏర్పాటు

### పోలీస్ అధికారులతో డిజిపి ఆనంద్ సమీక్ష



హైదరాబాద్: ఫిర్యాదుదారుల కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని డీజీపీ ఆనంద్ సూచించారు. సీసీటీఎన్ఎస్ వ్యవస్థ పనితీరు సరిగా లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్‌స్పెక్టర్ల నుంచి ఎస్పీలు, పోలీస్ కమిషనర్ల వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన డీజీపీ, పాత పద్ధతులను విడిచిపెట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా గ్రేహౌండ్స్, ఎస్ఐబీ విభాగాలను పునర్ వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని డీజీపీ తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్, డ్రగ్స్ నియంత్రణపై ప్రతి అధికారి కట్టుబడి పనిచేయాలని సూచించారు. త్వరలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో, ఫుడ్ అడల్ట్రేషన్ వింగ్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డీజీపీ వెల్లడించారు. జూనియర్లు సీనియర్లకు గౌరవం ఇవ్వాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. టెక్నికల్ సేవల కోసం ప్రత్యేకంగా డీజీపీ టెక్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లా ఎస్పీ, పోలీస్ కమిషనర్లు క్రైమ్ రివ్యూ తప్పకుండా నిర్వహించాలని, యూనిట్ హెడ్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని డీజీపీ ఆనంద్ ఆదేశించారు.

## బిఆర్ఎస్ నేతలవి దుర్మార్గపు ఆలోచనలు


### అందులో భాగంగానే బాల్క వ్యాఖ్యలు

### మండిపడ్డ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

హైదరాబాద్:బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బలయ్యాడని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నాయకులు వాడుతున్న భాష, చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ అగ్రనాయకత్వం అనుసరిస్తున్న రాజకీయ శైలిపై, వారి అణచివేత ధోరణిపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. 'బాల్క సుమన్‌తో ఎవరు మాట్లాడించారో కూడా తెలియాలి. పట్టాలు కోయాలని, దాడులు చేయాలని పిలుపునివ్వడం పూర్తిగా బీఆర్ఎస్ సంస్కృతి. ఇది ముమ్మాటికీ కేసీఆర్ నైజం. ఆయనకు తెలిసిన రాజకీయ నీతి ఇదే. కేసీఆర్ తనకు తెలిసిన కుటిల రాజకీయాన్నే కొడుకు కేటీఆర్‌కు నేర్పించారు. కేటీఆర్ తనకు తెలిసిన ఆ నీతినే బాల్క సుమన్‌కు నూరిపోశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ తప్పులు చేసి, దాన్ని ప్రశ్నిస్తే జై తెలంగాణ అంటారు. ఫార్ములా రేస్ నిధుల దుర్వినియోగంపై విచారణకు వెళ్తూ కూడా కేటీఆర్ జై తెలంగాణ అంటారు. తప్పులు చేసి వాటిని గొప్పగా చెప్పుకోవడం బీఆర్ఎస్ నేతలకే చెల్లింది. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగ సంఘాలు, చివరకు రైతులను కూడా రెచ్చగొట్టడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్న బీఆర్ఎస్ నాయకులు.. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తారు. సుమన్‌తో మాట్లాడించింది ఎవరో పోలీస్ అధికారులు విచారణ చేయాలని అన్నారు.ఇలాంటి దుర్మార్గపు ఆలోచనల నుండి బిఆర్ఎస్ నేతలు బయటకు రావాలన్నారు.

## కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

### వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్



హైదరాబాద్, : హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..'కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మూడు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్ అప్పుల పాలు చేశారు అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు మీదకు రండి.. మీకు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది' అని కేటీఆర్ అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

### జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం

### కేశవరావు కమిటీ తొలి భేటీ



హైదరాబాద్,మే30 : తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన జివో .679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్ లు, విద్యార్థులు, ఆర్.టి.సి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరపున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.



## రైతులకు వాతావరణ సూచనలు

### తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమం

### ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

హైదరాబాద్,మే30: రాష్ట్రంలోని రైతులకు సమయానుకూల వాతావరణ సమాచారం, శాస్త్రీయ వ్యవసాయ సూచనలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ వాతావరణ సలహా కార్యక్రమంను రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా (డీఐఎల్ ఇండియా), ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, డెవలప్మెంట్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియా మరియు ఎవిడెన్స్ యాక్షన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది.ఈ సందర్భంగా ఎవిడెన్స్ యాక్షన్ సంస్థ కంట్రీ డైరెక్టర్ శ్రీ అంకుర్ గర్ న్యూఢిల్లీ నుండి జూమ్ ద్వారా పాల్గొని, తమ సంస్థ రైతుల కోసం కృత్రిమ మేధస్సు ఆధారంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను మంత్రి గారికి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది తెలంగాణ రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంటూ, ఈ అవకాశాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి మరియు ప్రత్యేకంగా మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి భవిష్యత్తులో మరిన్ని సేవలను రైతులకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు వ్యవసాయ రంగానికి సవాళ్లుగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు ఖచ్చితమైన, సమయానుకూల వాతావరణ సమాచారం అందించడం అత్యంత అవసరమని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రైతులకు క్షేత్రస్థాయిలో ఉపయోగపడే సూచనలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

## హైడ్రా మరో భారీ అపరేషన్

### పుప్పాలగూడ పరిధిలో ముష్కిన్ చెరువుకు విముక్తి

హైదరాబాద్,మే30 : హైడ్రా మరో భారీ అపరేషన్ చేపట్టింది. కబ్జాకు గురైన చెరువును పరిరక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ-నార్సింగి గ్రామాల పరిధిలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. ముష్కిన్ చెరువు అభివృద్ధి పేరుతో చేస్తున్న కబ్జాలకు చెక్ పెట్టింది. చెరువులో.. రూ.5,500 కోట్ల విలువైన కబ్జాలను తొలగించి భూమి చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. హెచ్ఎండీఏ లెక్కల ప్రకారం చెరువు 52.20 ఎకరాల పరిధిలో ఉండగా.. చెరువు మధ్యలోంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కబ్జా చేసే ప్రయత్నం జరిగిందని హైడ్రా పేర్కొంది. సీఎస్ఆర్ నిధులతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన నిర్మాణ సంస్థ.. అభివృద్ధి మాటున కబ్జాకు ప్రయత్నించింది. గ్రామ రికార్డుల ప్రకారం చెరువు పరిధి 59.11 ఎకరాలు కాగా.. ఇందులో ప్రభుత్వ శిఖం 20.23 ఎకరాలు, మిగతా అంతా పట్టాభూమి. అక్కడ ఎలాంటి నిర్మాణపనులు చేపట్టరాదనే నిబంధల్ని ఉల్లంఘించిన రియల్టర్లు.. పేదల పేరుతో గుడిసెలు వేసి కొట్టేయాలని ప్రయత్నించారు. ఖాళీ చేయాలని రెండు నెలల సమయం ఇచ్చిన హైడ్రా .. హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేస్తోంది. చెరువు మధ్యలో వేసిన కట్టను తొలగించింది.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అరుదైన ఘనత

### దేశంలోనే తొలిసారిగా పిఎం-సేతు పథకం అమలు

అమరావతి,మే30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అరుదైన ఘనత లభించింది. దేశంలోనే తొలిసారిగా పిఎం-సేతు పథకం అమలు చేయనున్న రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ మేరకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ స్టీరింగ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్‌కు సంబంధించిన 'స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్'కు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో విశాఖ ఐటీఐల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. ప్రముఖ ఉక్కు దిగ్గజం ఆర్సెలార్ మిట్టల్ భాగస్వామ్యంతో ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. జాతీయ స్థాయిలో రూ.60,000 కోట్ల బ్జడెట్‌తో చేపడుతున్న ఈ కార్యక్రమంలో మొదటి దశలోనే ఆంధప్రదేశ్ ముందంజ వేసింది. విశాఖ ఐటీఐల అభివృద్ధికి అకడమిక్ భాగస్వామిగా ఔంఓ÷ఇఅఉ సంస్థ కూడా రంగంలోకి దిగింది. ఈ ప్రాజెక్టులో 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌ను అమలు చేయనున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఐటీఐ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. కోర్సు పూర్తి చేసిన వెంటనే విద్యార్థులకు నేరుగా పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే పిఎం సేతు లక్ష్యంగా కేంద్రం పేర్కొంది. 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో భాగంగా ప్రభుత్వ ఐటీఐలను బలోపేతం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏపీ బాటలోనే నడవడానికి మరో 12 రాష్ట్రాలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. పరిశ్రమల భాగస్వామ్యానికి వేగంగా టెండర్ పక్రియ కొనసాగుతోందని కేంద్ర వర్గాలు వెల్లడించాయి.

## ఖరీఫ్‌కు 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలు సిద్ధం

### 90 శాతం రాయితీపై రైతులకు అందజేత

### మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెల్లడి




విజయనగరం,మే30:జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలను సిద్ధం చేసినట్లు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఇందులో 8,883 క్వింటాళ్ల వరి విత్తనాలను గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం రాయితీతో పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 802 టార్పాలిన్లు, 14 ఆయిల్ ఇంజన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి సాలూరు మెంటాడ వీధిలోని 1, 2 వార్డుల్లో కాలువలు, వీధుల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వీధుల్లో అరుగులపై కూర్చొని మహిళలతో కలిసి కాఫీ తాగారు. ఇంధన పొదుపు

కార్యక్రమంలో భాగంగా మంత్రి స్కూటర్‌పై కార్యక్రమ స్థలానికి చేరుకోవడం ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఖరీఫ్-2026 సీజన్‌కు రైతులకు భారీ ఎత్తున రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సాలూరు నియోజకవర్గ రైతులకు 8,100 ఖఓఆ÷ూ కిట్లను కూడా పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి, రైతుల ఆదాయం పెరగడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

## మంత్రాలయం వద్ద విషాద ఘటన

### తుంగభద్రలో మునిగి ఐదుగురు గల్లంతు

కర్నూలు : మంత్రాలయం వద్ద విషాదం చోటుచేసుకుంది. తుంగభద్ర నదిలో ఈతకు వెళ్లిన ఐదుగురు గల్లంతయ్యారు. హైదరాబాద్‌కు చెందిన యువన్ చంద్ర (5), సతీష్ (35), మంత్రాలయంకు చెందిన రాఘవేంద్ర (25), ధను (23), ఉరవకొండకు చెందిన సంధ్య (22) నదిలో గల్లంతైన వారిలో ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రాలయంలోని ఓ ఇంట్లో జరిగిన సత్యనారాయణ స్వామి పూజకు హాజరైన బంధువులు, పూజ అనంతరం సమీపంలోని తుంగభద్ర నదికి వెళ్లి ఈతకు దిగినట్లు సమాచారం. నీటి లోతు అంచనా వేయకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలుస్తోంది. ఘటనలో ఆదోనికి చెందిన అపర్ణ సురక్షితంగా బయటపడినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని గుర్తించేందుకు పోలీసులు, మత్స్యకారులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటివరకు ఒక మృతదేహం లభ్యమైనట్లు సమాచారం. గల్లంతైన మిగతా వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.



## బోర్డర్ లో ఫుల్ సెక్యూరిటీ...

ఒక దేశంలో అంతర్గత భద్రత పటిష్టంగా ఉంటేనే .. అక్కడి ప్రజలకు మెరుగైన జీవనం లభిస్తుంది. అలాకాకుండా అంతర్గత భద్రత ఇబ్బందికరంగా ఉంటే ప్రజల పరిస్థితి దారుణంగా ఉంటుంది. గతంలో మన దేశంలో అంతర్గత భద్రత అంత గొప్పగా ఉండేది కాదు. ముఖ్యంగా బిఎస్ఎఫ్ ఆధీనంలో ఉన్న 15 రాష్ట్రాలలో చొరబాట్లు ఉండేవి. ఫలితంగా ఆయుధాలు అక్రమంగా మనదేశంలోకి రవాణా అయ్యేవి. నకిలీనోట్లు, మాదకద్రవ్యాలు వచ్చేవి. దీనివల్ల దేశంలో ఆందోళనకర పరిణామాలు చోటు చేసుకునేవి.పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బంగ్లాదేశ్ నుంచి భారీగా వలసలు ఉండేవి. మమతా బెనర్జీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బంగ్లాదేశ్ ప్రజలకు మన దేశ పౌరసత్వం లభించినట్టు ఆరోపణలు ఉన్నాయి. అస్సాం.. త్రిపుర రాష్ట్రాలలో కూడా బంగ్లాదేశ్ ప్రజలకు మన దేశ పౌరసత్వం సులభంగానే లభించినట్టు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో కొన్ని రాష్ట్రాలలో ఒక్క మతానికి సంబంధించిన జనాభా అధికంగా పెరుగుతున్నట్టు కేంద్రం గుర్తించింది. గత ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. కొన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా సరిహద్దు కలిగి ఉన్న రాష్ట్రాలలో ఒక మతానికి సంబంధించిన జనాభా అధికంగా పెరుగుతోందని.. దీనివల్ల సంక్షేమ పథకాలు.. అభివృద్ధికార్యక్రమాలు చేపట్టడం కష్టమవుతుందని వ్యాఖ్యానించారు. ఆయన మాటలను చాలామంది తేలికగా తీసుకున్నారు.ప్రధానమంత్రి ఆ మాటలను ఇప్పుడు క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రంగంలోకి దిగి మనదేశంలో ఉన్న 15 రాష్ట్రాల సరిహద్దులను పర్యవేక్షిస్తున్నారు. అక్కడ ఏకంగా కంచెలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అంతేకాదు ఒక హై లెవెల్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ హై లెవెల్ కమిటీ అన్ని రాష్ట్రాలలో జనాభా లెక్కలను పరిశీలిస్తుంది. ఒక మతంలో అధికంగా పెరుగుదల ఉంటే.. అది ఎందుకు సాధ్యమైందో లోతుగా విశ్లేషణ చేస్తుంది. ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తుంది.ఇప్పటికే హోమ్ మినిస్టర్ అమిత్ షా రాజస్థాన్ లోని బికనీర్ ప్రాంతంలో పర్యటించారు. అక్కడ సరిహద్దులను పరిశీలించారు. మరోవైపు అస్సాం, త్రిపుర ప్రాంతాలలో ఇప్పటికే బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చిన వారిని బయటికి పంపించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కూడా పంపిస్తున్నారు. మిగతా ప్రాంతాలలో కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తారని తెలుస్తోంది. సరిహద్దు రాష్ట్రాల్లో అమిత్ షా పర్యటించడం.. కంచె నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్న నేపథ్యంలో.. ఇకపై చొర బాట్లు.. అక్రమ కార్యకలాపాలకు తావుండదని జాతీయ వాదులు చెబుతున్నారు.

# కాలంతో పోరాడలేక చతికిల పడ్డ కమ్యూనిస్టులు

కేరళ సిఎంగా ఉండగానే పినరయ్ విజయ్‌పై ఆరోపణలు వచ్చాయి. కూతురికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశారన్న అభియోగాలు వచ్చాయి. ఇందులో ఆనాటి నుంచే కేసు నడుస్తోంది. తాజాగా ఇప్పుడు ఇడి రంగంలోకి దిగడంతో ఇది కాంగ్రెస్, బిజెపిల కుట్ర అని, లెఫ్ట్ పార్టీని దెబ్బతీసే కుయుక్తి అంటూ విమర్శలు చేస్తున్నారు. చాలా విచిత్రంగా ఈ రెండు పార్టీలు కలుస్తాయా అన్నది కమ్యూనిస్టులే చెప్పాలి. మరో విషయమేమంటే ఎన్నికల సందర్భంగా రాహుల్ తన ప్రచారంలో బిజెపి లెఫ్ట్‌తో కుమ్మక్కయిందని ఆరోపించారు. కాంగ్రెస్- బిజెపి రెండూ కూడబలుక్కొని కేరళంలో సిపిఎం ప్రతిష్టను దెబ్బతీయటానికి బరి తెగించాయని విమర్శలు చేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఇడి నోటీసులు ఇవ్వటంతో వ్యవహారం మొదలైంది. దేశంలో ప్రతిపక్ష పార్టీలపైనా, నాయకులపైనా అవినీతి ఆరోపణలు గుప్పించడం, ఆ తరువాత తన గుప్పిట్లో పెట్టుకున్న దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయించడం కేంద్రంలోని మోడీ-షా ప్రభుత్వం చాలాకాలంగా అనుసరిస్తున్న విధానం అని దాదాపు అన్ని పార్టీలు చేస్తున్న ఆరోపణలే. ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌ల మీద సాగించిన దాష్టీకం, ఇందులో భాగమని సిపిఎం ఆరోపణ. అవినీతి పంకిలం అంటించి రాజకీయ లబ్ధి పొందాలనే బిజెపి కుట్రపూరిత వ్యూహం అత్యంత దిగజారుడుతనానికి నిదర్శనంగా ఇప్పుడు సిపిఎం ఆరోపిస్తోంది. కేరళంలో అధికారం కోల్పోయాక సిపిఎం బహుశా కనుమరుగైనట్లుగానే భావించాలి. కేరళంలో కొంత మిణుకుమిణుకుమంటున్నా,దేశంలోని అనేక రాష్ట్రాల్లో అసలు ఉనికి లేకుండా పోయింది. ముఖ్యంగా కమ్యూనిస్టులు నేలవిడిచి సాము చేయడం, పడికట్టు సిద్ధాంతాల నుంచి బయటపడక పోవడం, గతంలో లాగా పోరాటలకు దూరంగా ఉండడం వంటివన్నీ వారిని తుడిచిపెట్టేలా చేశాయి. కేరళంలో విజయన్ కుమార్తె నిర్వహణలోని సంస్థ అందించిన సేవల నిమిత్తం పొందిన ప్రతిఫలాన్ని వివాదాస్పదం చేసి, మనీ లాండరింగ్ సెక్షన్లు బనాయించిందన్నది సిపిఎం ఆరోపణగా ఉంది. రాహుల్ గాంధీ ఇంకో రెండడుగులు ముందుకేసి, పినరయి విజయన్‌ను ఎందుకు అరెస్టు చేయరంటూ ప్రశ్నించాడట. కేరళంలో అధికారంలోకి వచ్చిన మరు క్షణం నుంచి ఒకపక్క కాంగ్రెస్, మరోపక్క సంఘ్ పరివార్ శక్తులూ సిపిఎంపై దాడులకు తెగబడుతున్నాయన్న వాదనను సిపిఎం తెరపైకి తెచ్చింది. విజయన్ ఇంటిపై కుట్రపూరిత దాడుల గురించి తెలిసిన వెంటనే దేశమంతా వెల్లువెత్తిన నిరసనలే ఎర్రజెండా పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం అంటోంది. నిజానికి ఈ కేసు చాలా చిన్నది. దీనిని కోర్టులో తేల్చుకోవచ్చు. కానీ అలా చేయడం లేదు. లెఫ్ట్ రాజకీయాలకు వస్తే బెంగాల్లో 35 ఏళ్లపాటు అధికారంలో ఉండి చేసిందేమీ లేదు. కేరళలోనూ ప ఎద్దగా అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు. తరిపురలోనూ అలాగే చేశారు. అందుకే ప్రజలు వీరిని ఇంటికి పంపించారు. ఈ దెబ్బతో దేశంలో ఇక లెఫ్ట్ పార్టీలకు కాలం చెల్లినట్లే. అభివృద్ధి చెందిన దేశాల్లో, అంటే



సంపన్న, వలసవాద, పారిశ్రామిక దేశాల్లో కమ్యూనిస్టు భావజాలం అంతగా విస్తరించలేకపోయింది. వలస విముక్తి ఉద్యమాలు జోరందుకున్న లేదా నవస్వతంత్ర దేశా ల్లో మాత్రం దండిగా మార్మోగింది. అలాంటి దేశాల్లో భారత్ మొదటి వరుసలో ఉంటుంది. సాంప్రదాయిక భావజాల ప్రతినిధి అయిన ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిన 1925లోనే కమ్యూనిస్టు పార్టీ ఊపిరిపోసుకుంది. ఆర్ఎస్ఎస్ కుటుంబానికి చెందిన బీజేపీ తన అధికారాన్ని పటిష్టపరచుకుంటున్న తరుణంలో కమ్యూనిస్టులు కనుమరుగైపోతుండటం ఓ వైచిత్రి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత 1951 -52 నాటి తొలి ఎన్నికల్లో వారు గణనీయమైన విజయాలు సాధించారు. నల్గొండ నుంచి కమ్యూనిస్టు నేత రావి నారాయణరెడ్డి, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజారిటీ సాధించడం గురించి అప్పట్లో గొప్ప గా చెప్పుకొన్నారు. తాజాగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత దేశంలో కమ్యూనిస్టుల పలుకుబడి అడుగంటిన సూచనలు కనిపిస్తు న్నాయి. సు మారు 50 ఏండ్లలో ఏ రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు ప్రభుత్వం లేని పరిస్థితి వచ్చింది. కేరళలో పినరయి విజయన్ ప్రభుత్వ ఓటమి కీలక పరిణామమే. దీంతో దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టుల శకం అంతరించినట్టేననే వ్యాఖ్యానాలు వినిపిస్తుండటం గమనార్హం. ఒకప్పుడు కమ్యూనిస్టులు ప్రజల కోసం ఉద్యమాలు చేసేవారు. ఇప్పుడా పరిస్థితులు లేకుండ పోయాయి. కేరళ తర్వాత బెంగాల్, త్రిపుర ఇలా మొత్తం మూడు రాష్ట్రాల్లో వామపక్ష ప్రభుత్వాలు సుదీర్ఘకాలం కొనసాగాయి. కానీ ఇప్పుడదంతా గత వైభ వం. మారిన పరిస్థితుల్లో దానిని తిరిగి రాబట్టుకోవడం అంత సులభం కాదని మాత్రం చెప్పవచ్చు. కేంద్రంలో కాంగ్రెస్ ఆధిపత్యం వీగిపోయి, సంకీర్ణ ప్రభుత్వాల కాలంలో కమ్యూనిస్టులు హస్తినలో మంత్రి పదవులూ చేపట్టారు. ఓ దశలో కమ్యూనిస్టు సీనియర్ నేత జ్యోతిబసును ప్రధాని పదవి చేపట్టే అవకాశమూ తలుపు తట్టింది. అంతటి ఉన్నతస్థితి నుంచి, నేడు ఏమాత్రం ప్రాముఖ్యం లేని స్థాయికి కమ్యూనిస్టులు పడిపోయారు. కేరళంలో తమను ఓడించిన కాంగ్రెస్‌తో తెలంగాణలో అంటకాగడం, ఒకటి రెండు స్థానాల కోసం వెంపర్లాడటం వారి దైన్యాన్ని కండ్లకు కడుతున్నది. భారత్‌లో పార్లమెంటరీ పంథాలో వెళ్లిన కమ్యూనిస్టులు కనుమరుగవుతుంటే, మరోవైపు సాయుధ పోరాటాన్ని ఎంచుకున్న కమ్యూనిస్టులు కగార్ ధాటికి నేలకొరుగుతున్నారు. కమ్యూనిస్టుల 'చారిత్రిక తప్పిదాలు', ప్రజల్లో పెరిగిన వినిమయతత్వం అందుకు దారితీశాయి అనేది అక్షరసత్యం. ప్రజలిప్పుడు డబ్బు సంపాదించటం, ఖర్చు పెట్టటం గురించి తప్ప విప్లవాలు, ఉద్యమాల గురించి ఎక్కువగా ఆలోచించటం లేదు. కాలం చెల్లిన వ్యూహాలు, ఎత్తుగడలూ కమ్యూనిస్టుల మహాప్రస్థానానికి బ్రేకులు వేశాయి. మొత్తంగా ఇప్పుడు కమ్యూనిస్టుల భవిష్యత్ ఏంటన్నది కాలమే చెప్పాలి. పినరయ్ విజయ్ లాంటి వారు కూతురుకు మేలు చేయడం కోసం అవినీతి బురద తొక్కడం కూడా కాల వైచిత్రమే.

## ట్రెండింగ్ లో ఇథనాల్ కుకింగ్ స్టౌ...

పశ్చిమాసియా యుద్ధం కారణంగా దేశంలో ఇంధన సంక్షోభం నెలకొంది క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతున్నాయి. దీంతో దేశంలో పెట్రో ధరలు పెరుగుతున్నాయి. ఎల్పీజీ సరఫరా నిలిచిపోవడంతో వాటిధరలను కేంద్రం పెంచింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లలో గ్యాస్ సరఫరా నిలిచిపోయి మూతపడుతున్నాయి. ఈ తరుణంలో ప్రయత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఇంధన రంగంలో కొత్త మలుపు రాబోతోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఇటీవల ఇథనాల్ ఆధారిత కుకింగ్ స్టవ్‌లను ఎల్‌పీజీ సిలిండర్లకు ఆర్థికపరంగా మంచి ప్రత్యామ్నాయంగా సిఫార్సు చేశారు. దేశీయ ఇంధన వనరులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ ప్రతిపాదన వచ్చింది. ఇథనాల్ స్టవ్‌లను ప్రోత్సహించడానికి యువతను ఆకర్షించేలా రూ.40 కోట్ల ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించడం ఈ సూచనకు ఆచరణాత్మక బలం ఇస్తోందిఈ స్టవ్‌లో నీటిలో కేవలం 7 శాతం ఇథనాల్ కలిపితే సరైన మంట వస్తుందని గడ్కరీ తెలిపారు. సాధారణ ఎల్‌పీజీ స్టవ్‌లతో పోలిస్తే ఇందులో మసి, పొగ, కాలుష్యం ఏమీ ఉండదు. ఇథనాల్ సులభంగా లభ్యమవుతుంది మరియు దేశంలోని చక్కెర కర్మాగారాలు, మక్క ఉత్పత్తి నుంచి సులభంగా తయారు చేయవచ్చు. ఇప్పటికే ఈ స్టవ్‌లు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయి, కాబట్టి సాధారణ ప్రజలు సులభంగా ప్రయత్నించవచ్చు.ఎల్‌పీజీ సిలిండర్ ధరలు ఎప్పటికప్పుడు పెరుగుతున్న నేపథ్యంలో ఇథనాల్ స్టవ్



గృహిణుల ఖర్చును గణనీయంగా తగ్గించవచ్చు. పొగ, మసి లేకపోవడం వల్ల ఇంటి లోపలి గాలి నాణ్యత మెరుగుపడుతుంది. ముఖ్యంగా గ్రామీణ మహిళల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. క్రూడ్ ఆయిల్ దిగుమతులపై ఆధారపడటం తగ్గి, దేశీయ ఇథనాల్ ఉత్పత్తి పెరిగి రైతులకు కొత్త ఆదాయ వనరు అవుతుంది. రూ.40 కోట్ల పథకం ద్వారా స్టార్టప్‌లు, యువ ఇంజనీర్లు ఈ టెక్నాలజీని మరింత మెరుగుపరచడానికి ప్రోత్సాహం లభిస్తుంది.ఇథనాల్ బ్లెండింగ్‌లో భారత్ ఇప్పటికే ముందుకు వచ్చింది. పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని పెంచడం ద్వారా క్రూడ్ ఆయిల్ ఆదా చేస్తోంది. ఇప్పుడు కుకింగ్ రంగంలోకి ఈ టెక్నాలజీని తీసుకురావడం సమగ్ర ఇంధన వ్యూహంలో భాగమని చెప్పవచ్చు.అయితే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి:ఇథనాల్ సరఫరా గొలుసు బలోపేతం చేయాలి. సాధారణ ప్రజలు మారడానికి అవగాహన కార్యక్రమాలు అవసరం. స్టవ్ ధర, భద్రత, వినియోగ సౌలభ్యం వంటి అంశాల్లో మెరుగుదల చేయాలి. ఈ పథకం విజయవంతమైతే గ్రామీణ భారత్‌లో ఇంధన వినియోగం, పర్యావరణ రంగంలో ముఖ్యమైన మార్పు వస్తుంది. ప్రభుత్వం ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తే రైతులు, పరిశ్రమలు, గృహిణులు మూడు వర్గాలు కూడా లాభపడతాయి.

### నిమ్స్ లో అందుబాటులోకి వచ్చిన

## అత్యాధునిక వైద్య సేవలు

**రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే పరీక్ష ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితం చేయనున్నారు.**

**హైద్రాబాద్ మే 29 :** హైదరాబాద్లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో అత్యాధునిక వైద్య సేవల విస్తరణ వేగం అందుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. దిల్లీ ఎయిమ్స్ స్థాయిలో నిమ్స్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటోంది. సేవల ఆధునికీకరణతోపాటు పరిశోధనలకు పెద్దపేట వేయనున్నారు. రేవంత్రెడ్డి సూచనలతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తరచూ అధికారులతో సమీక్షిస్తూ నిమ్స్కు ఆధునిక వసతులు కల్పించే దిశగా కృషి చేస్తున్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వ బడ్జెట్, సీఎస్ఆర్ తదితర వనరుల ద్వారా సమకూరిన నిధుల్లో రూ.150 కోట్లకు పైగా వెచ్చించి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

**ఆధునిక క్యాన్సర్ చికిత్సలకు నిమ్స్ శ్రీకారం**

తాజాగా నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ (ఎన్జీఎస్) సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. కొన్నాళ్ల క్రితమే చేపట్టిన ప్రయోగాత్మక పరీక్షలు ఇప్పుడు విజయవంతమవడంతో శుక్రవారం నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. మొదటి విడతలో వందల మంది రోగుల శాంపిళ్లను ఎన్జీఎస్ మిషన్పై విజయవంతంగా పరీక్షించారు. వారందరికీ ఆధునిక క్యాన్సర్ చికిత్సలు అందించనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ అత్యాధునిక జన్యుపరీక్షను ప్రారంభించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే ఈ పరీక్షను ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితంగా చేయనున్నారు.

**అందరికీ ఒకే ఔషధం కాదు**

ఇంత వరకు ఒకే రకం క్యాన్సర్ సోకిన వారికి ఒకేరకం మెడిసన్ ఉండేది. కానీ అది కొంత మందికి పని చేయకపోవడంతో ఆ వ్యాధి మరింత ఎక్కువ అవుతుంది. దీనికి కారణం రోగుల్లో జన్యులోపం వేర్వేరుగా ఉండటమే. ఉదాహరణకు ఇద్దరు వ్యక్తులకు ఊపరితిత్తుల క్యాన్సర్ వస్తే వారిలో ఒకరికి ఈజీఎఫ్ఆర్ జన్యువు మారితే, మరోకరిలో ఏఎల్కే జన్యువు ఉండే అవకాశం ఉంది. ఈ తేడాను ఎన్జీఎస్ పరీక్షతో తెలుసుకోవచ్చు. క్యాన్సర్తో ఏ జన్యువు పాడైంది. ఏ జన్యువు ఎక్కువ మ్యుటేషన్కు గురై క్యాన్సర్కు కారణమైందో కచ్చితంగా గుర్తించవచ్చు. ఈ ఔషధంతో ఆ జన్యువుపైనే నేరుగా దాడి చేసే టార్గెటెడ్ థెరపీ, పర్సనలైజ్డ్ మందులను వైద్యులు సిఫార్సు చేయొచ్చు. ముఖ్యంగా స్టేజ్-4 ఊపిరితిత్తులు, పెద్దపేగు, అండాశయ క్యాన్సర్లు, రొమ్ము, కీమోథెరపీ విఫలమైన వారికి ఎక్కువ ఉపయోగం ఉంటుందని డాక్టర్లు పేర్కొన్నారు.

**నిమ్స్లో ఉచిత వైద్య పరీక్షలు**

అన్ని ఆశలు వదులుకునే నాలుగో దశ క్యాన్సర్లలో ఉన్న ప్రస్తుతం ఇమ్యునోథెరపీ పెద్దది. శరీరంలోని వ్యాధి నిరోధక టి-కణాలు ప్రేరేపించి క్యాన్సర్ను నియంత్రించేందుకు ఈ మందులు పనిచేస్తాయి. రూ.లక్షల విలువైన మందులు పనిచేస్తాయో లేదో తెలుసుకోకుండా గుడ్డిగా సిఫార్సు చేస్తే పెషేంట్కి నష్టం కలగవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్జీఎస్ పరీక్ష కీలకం. క్యాన్సర్ కాదు నివ్యాధికి చికిత్సేర్ధారణ పరీక్షలు సైతం అత్యంత ఖరీదైనవే. చికిత్సలో భాగంగా ఇచ్చే రకరకాల మందులు శరీరాన్ని పాడుచేస్తోంది. గతంలో మ్యుటేషన్లకు అనుగుణంగా చికిత్స అందిస్తున్నారు. అయితే మ్యూటేషన్ల నిర్ధారణ చేసే పరీక్షలు ఖరీదు వేల రూపాయలు ఉంటుంది. అలాంటిది ఇటీవల ఖరీదైన వైద్య పరీక్షలను తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉచితంగా నిమ్స్ అందిస్తోంది.

## బావమరిది కోసం బావగారు...

బాలయ్య బాబు నట వారసుడు అయిన మోక్షజ్ఞ సినిమా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తాడు అంటూ గత కొన్ని సంవత్సరాల నుంచి వార్తలైతే వినిపిస్తున్నాయి. గత సంవత్సరం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సినిమాఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్నాడు అంటూ ఒక సినిమాని కూడా అనౌన్స్ చేశారు. కానీ అనుకోని కారణాలవల్ల ఆ సినిమా ఆగిపోయింది. ఇప్పుడు మరోసారి తన ఎంట్రీ ఉంటుందని వార్తలు వస్తున్నప్పటికి ప్రేక్షకులు మాత్రం ఆ మాటలు నమ్మడం లేదు. ఎందుకంటే మోక్షజ్ఞ ఇండస్ట్రీకి సంవత్సరం ముందే రావాల్సింది. ఇక ఇప్పుడు తనకి 30 సంవత్సరాల వయసుకు వచ్చింది. ఇప్పుడు ఇండస్ట్రీకి వచ్చి ఏం చేస్తాడు...ఆయన ఏం చేసిన కూడా మరో 5 సంవత్సరాల సమయం పడుతుంది. ఈ లోగా 40 సంవత్సరాల వయసుకి దగ్గరవుతాడు. అప్పుడు ఎలాంటి సినిమాలు చేస్తాడు. అనేది కూడా తెలియాల్సి ఉంది.నిజానికి మోక్షజ్ఞ కి సినిమా ఇండస్ట్రీకి రావడం ఇంట్రెస్ట్ లేకపోతే అది స్ట్రెయిట్ గా బాలయ్య బాబుకి చెప్పేసి కామ్ గా ఉంటే సరిపోతుంది. అలా కాదని ప్రతి నెలకొకసారి మోక్షజ్ఞ సినిమా స్టార్ట్ అయిపోతుంది అంటూ అభిమానుల్లో ఒక ఆనందాన్ని నింపి మళ్లీ అంతలోనే అది లేదు అంటూ అసంతృప్తిని నింపే ప్రయత్నం చేస్తున్నారు.దీని వల్ల అటు అభిమానులతో పాటు, ఇటు నందమూరి ఫ్యామిలీ కూడా చాలా వరకు డిస్టబెన్స్ గా ఫీల్ అవుతున్నారు. ఇకప్రస్తుతం మోక్షజ్ఞ వల్ల బావ అయినా నారా లోకేష్ సైతం రంగంలోకి దిగి తన బామ్మర్దిని హీరోగా మార్చాలనే ప్రయత్నం చేయబోతున్నాడట. మోక్షజ్ఞ కోసం లోకేష్ స్వయంగా ఒక రెండు కథలను విని సెలెక్ట్ చేసి మరి పెట్టాడట.మోక్షజ్ఞ ఆ కథలలో నటిస్తాడా లేదా అనేది తెలియాల్సి ఉంది. మరి ఇంతకీ ఈ సినిమాలను డైరెక్ట్ చేసే డైరెక్టర్ ఎవరు అనేది కూడా తెలియాల్సి ఉంది... ఇప్పటివరకు నందమూరి అభిమానులు మోక్షజ్ఞ కోసం ఎదురు చూశారు. కానీ ఇక మీదట వాళ్లకు ఎదురుచూసే అంత ఓపిక లేదు ఇప్పటికైనా మోక్షజ్ఞ ఇండస్ట్రీకి వస్తే బాగుంటుంది. విమర్శలు వచ్చే ప్రమాదం కూడా ఉంది...

# ప్యాకెట్ ఆయిల్ మంచిదా? ప్లాస్టిక్ బాటిల్‌లో ఆయిల్ మంచిదా?

వంట నూనె కొనడానికి వెళ్లినప్పుడు చాలా మంది ప్యాకెట్ లేదా ప్లాస్టిక్ బాటిల్ ఏదో ఒకటి ఎంచుకుంటారు. అయితే ఆరోగ్యం విషయంలో ఏది సురక్షితం అనే ప్రశ్న వచ్చినప్పుడు మాత్రం 99 శాతం మంది పొరపాట్లు చేస్తున్నారు. నూనె నాణ్యతతో పాటు దానిని నిల్వ చేసే విధానం మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వంట నూనె కొనడానికి వెళ్లినప్పుడు చాలా మంది ప్యాకెట్ లేదా ప్లాస్టిక్ బాటిల్ ఏదో ఒకటి ఎంచుకుంటారు. అయితే ఆరోగ్యం విషయంలో ఏది సురక్షితం అనే ప్రశ్న వచ్చినప్పుడు మాత్రం 99 శాతం మంది పొరపాట్లు చేస్తున్నారు. నూనె నాణ్యతతో పాటు దానిని నిల్వ చేసే విధానం మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ప్లాస్టిక్ ప్యాకెట్ – బాటిల్ మధ్య తేడా: సాధారణంగా నూనె ప్యాకెట్లు తక్కువ ధరలో దొరుకుతాయి. ఇవి పలచని ప్లాస్టిక్ పొరలతో తయారవుతాయి. రవాణా సమయంలో ఎండ తగిలినా లేదా వేడి ప్రదేశాల్లో నిల్వ చేసినా ప్లాస్టిక్ కరిగి నూనెలో కలిసే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిళ్లు కొంత గట్టిగా ఉన్నప్పటికీ.. ఎక్కువ కాలం నిల్వ ఉంటే అందులోని రసాయనాలు నూనెలోకి విడుదలవుతాయి. ప్లాస్టిక్ ప్యాకెట్ – బాటిల్ మధ్య తేడా: సాధారణంగా నూనె ప్యాకెట్లు తక్కువ ధరలో దొరుకుతాయి. ఇవి పలచని ప్లాస్టిక్ పొరలతో తయారవుతాయి. రవాణా సమయంలో ఎండ తగిలినా లేదా వేడి ప్రదేశాల్లో నిల్వ చేసినా ప్లాస్టిక్ కరిగి నూనెలో కలిసే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిళ్లు కొంత గట్టిగా ఉన్నప్పటికీ.. ఎక్కువ కాలం నిల్వ ఉంటే అందులోని రసాయనాలు నూనెలోకి విడుదలవుతాయి. పరిశోధన ఏం చెబుతోంది? ఆహార భద్రతపై జరిగిన 'నేషనల్



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ హెల్త్ సైన్సెస్' పరిశోధనల ప్రకారం, ప్లాస్టిక్ కంటైనర్లలో నిల్వ చేసే నూనెలు అత్యంత హానికరంగా మారుతున్నాయి. పరిశోధన ఏం చెబుతోంది? (=వంముఖీఎష్ట్ర ×అంఅస్త్రష్ట్ర): ఆహార భద్రతపై జరిగిన 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ హెల్త్ సైన్సెస్' (చీ×జుఝా) పరిశోధనల ప్రకారం, ప్లాస్టిక్ కంటైనర్లలో నిల్వ చేసే నూనెలు అత్యంత హానికరంగా మారుతున్నాయి. శాస్త్రీయ వాస్తవం: ప్లాస్టిక్ తయారీలో వాడే 'బిస్ఫెనాల్–ూ' (దీూ), 'థాలేట్స్' వంటి రసాయనాలు నూనెలో సులభంగా కరుగుతాయి. ఈ రసాయనాలు శరీరంలో చేరడం వల్ల హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. ఇది సంతానలేమి సమస్యలకు, థైరాయిడ్ ఇబ్బందులకు దారితీస్తుందని ఈ అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా వేడి వాతావరణంలో ప్లాస్టిక్ నుంచి విషపూరిత అణువులు నూనెలోకి వేగంగా విడుదలవుతాయి. వంటి రసాయనాలు నూనెలో సులభంగా కరుగుతాయి. ఈ రసాయనాలు శరీరంలో చేరడం వల్ల హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. ఇది సంతానలేమి సమస్యలకు, థైరాయిడ్ ఇబ్బందులకు దారితీస్తుందని ఈ అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా వేడి వాతావరణంలో ప్లాస్టిక్ నుంచి విషపూరిత అణువులు నూనెలోకి వేగంగా విడుదలవుతాయి. మీరు చేస్తున్న తప్పు ఇదే! చాలా మంది ప్యాకెట్ ఆయిల్ తెచ్చిన తర్వాత దానిని ప్లాస్టిక్ డబ్బాల్లోనే పోసి నిల్వ చేస్తారు. నూనె కాంతికి, వేడికి గురైనప్పుడు త్వరగా ఆక్సీకరణం (ాఞఅఞ్అశీఅ) చెందుతుంది. దీనివల్ల నూనెలోని పోషకాలు నశించి, అది విషతుల్యంగా మారుతుంది. ఆయిల్ తెచ్చిన తర్వాత దానిని ప్లాస్టిక్ డబ్బాల్లోనే పోసి నిల్వ చేస్తారు. నూనె కాంతికి, వేడికి గురైనప్పుడు త్వరగా ఆక్సీకరణం (ాఞఅఞ్అశీఅ) చెందుతుంది. దీనివల్ల నూనెలోని పోషకాలు నశించి, అది విషతుల్యంగా మారుతుంది. నూనెను ఎప్పుడూ గాజు సీసాలు లేదా స్టీల్ కంటైనర్లలో మాత్రమే నిల్వ చేయాలి. నూనె డబ్బాలను చీకటిగా, చల్లగా ఉండే ప్రదేశాల్లో ఉంచడం ఉత్తమం. ప్లాస్టిక్ ప్యాకెట్లు కొన్న వెంటనే వాటిని స్టీల్ పాత్రలోకి మార్చుకోవడం మంచి పద్ధతి. నూనెను ఎప్పుడూ గాజు సీసాలు లేదా స్టీల్ కంటైనర్లలో

## పప్పు తినొద్దు.. వీరికి విషంతో సమానం!



అన్నంలో ఎర్ర కందిపప్పు కలిపి తింటే ఆ రుచే వేరు. ఈ పప్పు వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ప్రోటీన్లు పుష్కలంగా ఉండి, కేలరీలు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలని ఆశించే వారు తమ ఆహారంలో దీనిని తప్పనిసరిగా చేర్చుకోవచ్చు. కండరాల నిర్మాణానికి కూడా ఇది ఎంతో దోహదపడుతుంది. దశాబ్దాలుగా ఈ పప్పు ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఉడకబెట్టినా, వేయించినా లేదా రాత్రంతా నానబెట్టినా.. ఈ పోషక పప్పు రకరకాల రుచుల్లో అలరిస్తుంది. అన్నం, పప్పు కలయికకు సాటి మరొకటి లేదు. ప్రోటీన్ల నిలయమైన ఈ పప్పును అనారోగ్యం నుండి కోలుకునే సమయంలో తీసుకోవచ్చు. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని ఇది నియంత్రిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడం, రక్తహీనతను తగ్గించడం దీని ప్రత్యేకత. గుండె జబ్బులు రాకుండా చూడటమే కాకుండా.. చర్మం మెరవడానికి, ఎముకల పటిష్టతకు కూడా ఇది మేలు చేస్తుంది. ఇన్ని ఉపయోగాలు ఉన్న ఈ పప్పు కొన్ని సందర్భాల్లో చాలా హానికరం కావచ్చని ఆయుర్వేద నిపుణురాలు దీక్షా భవసర్ చెబుతున్నారు. మీరు నిర్లక్ష్యంగా ఉంటే ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉంది. మీకు యూరిక్ యాసిడ్ సమస్య ఉంటే ఈ పప్పుకు దూరంగా ఉండటం మంచిది. ఇందులో ప్యూరిన్లు ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగి కీళ్ల నొప్పులు తీవ్రమవుతాయి. మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారికి కూడా ఇది ఇబ్బంది కలిగించవచ్చు. ఇందులోని ఆక్సలేట్ కంటెంట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది. మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారికి కూడా ఇది ఇబ్బంది కలిగించవచ్చు. ఇందులోని ఆక్సలేట్ కంటెంట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది.

## మీ ముఖంలో తేడాలు వచ్చాయంటే వెంటనే అలర్ట్ అవ్వండి గురూ!

శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె జబ్బుల ముప్పు పొంచి ఉంటుంది. రక్తంలో కొవ్వు శాతాన్ని సూచించే కొన్ని కీలక మార్పులు మన ముఖం మీద కూడా కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆ లక్షణాలు ఏంటో తెలుసుకుని ఇప్పుడు తెలుసుకుందాం... మన శరీరంలో చాలా సమస్యలు కొలెస్ట్రాల్‌తో ముడిపడి ఉంటాయి. ముఖ్యంగా గుండె సంబంధిత జబ్బులు, లివర్ వ్యాధులు, డయాబెటిస్ వంటి వాటికి కొవ్వులు (కొలెస్ట్రాల్) ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమవుతాయి. అయితే, మన శరీరంలోని చాలా మార్పులు శరీరంలోని కొలెస్ట్రాల్ పెరుగుదలను సూచిస్తాయి. కళ్ల నుంచి కాళ్ల వరకు కనిపించే మార్పులు హెచ్చరికలు చేస్తూ ఉంటాయి. కొలెస్ట్రాల్ పెరిగితే మనిషి కళ్లు, కాళ్లలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయని 'ఓన్లీ మై హెల్త్' పోర్టల్‌తో చెప్పారు హైదరాబాద్ లక్డీ కా పుల్‌లోని గ్లెనీగల్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఎం సాయి సుధాకర్. వివరాలు చూద్దాం. మన శరీరంలో చాలా సమస్యలు కొలెస్ట్రాల్‌తో ముడిపడి ఉంటాయి. ముఖ్యంగా గుండె సంబంధిత జబ్బులు, లివర్ వ్యాధులు, డయాబెటిస్ వంటి వాటికి కొవ్వులు (కొలెస్ట్రాల్) ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమవుతాయి. అయితే, మన శరీరంలోని చాలా మార్పులు శరీరంలోని కొలెస్ట్రాల్ పెరుగుదలను సూచిస్తాయి. కళ్ల నుంచి కాళ్ల వరకు కనిపించే మార్పులు హెచ్చరికలు చేస్తూ ఉంటాయి. కొలెస్ట్రాల్ పెరిగితే మనిషి కళ్లు, కాళ్లలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయని 'ఓన్లీ మై హెల్త్' పోర్టల్‌తో చెప్పారు హైదరాబాద్ లక్డీ కా పుల్‌లోని గ్లెనీగల్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఎం సాయి సుధాకర్. వివరాలు చూద్దాం. సాధారణంగా శరీరంలో మంచి కొవ్వులు(ఎఖూ), చెడు కొలెస్ట్రాల్ (ాఖూ) ఆరోగ్యానికి ప్రమాదం. ముఖ్యంగా, ాఖూ గుండెపోటు, రక్త నాళాలకు సంబంధిత అనారోగ్యానికి కారణమవుతుంది. శరీరం ఇచ్చే సిగ్నల్స్‌ను ముందే గమనించడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. సాధారణంగా శరీరంలో మంచి కొవ్వులు(ఎఖూ), చెడు కొలెస్ట్రాల్ (ాఖూ) ఆరోగ్యానికి ప్రమాదం. ముఖ్యంగా, ాఖూ గుండెపోటు, రక్త నాళాలకు సంబంధిత అనారోగ్యానికి కారణమవుతుంది.



## ఉదయం లేవగానే మీలో ఈ లక్షణాలు కనిపిస్తే ప్రెగ్నెన్సీయేనట..



స్త్రీ జీవితంలో మాతృత్వం ఒక మధురమైన అనుభూతి. చాలా మంది మహిళలు గర్భం దాల్చిన విషయం పీరియడ్స్ ఆగిపోయే వరకు గుర్తించలేరు. అయితే పీరియడ్స్ మిస్ కావడానికి ముందే శరీరం కొన్ని సున్నితమైన సంకేతాలను పంపిస్తుంది. ఈ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే ప్రెగ్నెన్సీని నిర్ధారించుకోవడం సులభం అవుతుంది. నిపుణులు సూచిస్తున్న ఆ 6 ప్రధాన లక్షణాలు ఇక్కడ ఉన్నాయి. స్త్రీ జీవితంలో మాతృత్వం ఒక మధురమైన అనుభూతి. చాలా మంది మహిళలు గర్భం దాల్చిన విషయం పీరియడ్స్ ఆగిపోయే వరకు గుర్తించలేరు. అయితే పీరియడ్స్ మిస్ కావడానికి ముందే శరీరం కొన్ని సున్నితమైన సంకేతాలను పంపిస్తుంది. ఈ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే ప్రెగ్నెన్సీని నిర్ధారించుకోవడం సులభం అవుతుంది. నిపుణులు సూచిస్తున్న ఆ 6 ప్రధాన లక్షణాలు ఇక్కడ ఉన్నాయి. వికారం, వాంతులు.... ఉదయాన్నే నిద్రలేవగానే వికారంగా అనిపించడం గర్భధారణ ప్రాథమిక లక్షణం. శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల వాసనల పట్ల సున్నితత్వం పెరుగుతుంది. ఆహారం చూసినా, వండినా వాంతులు వచ్చేలా అనిపిస్తుంది. ఉదయాన్నే నిద్రలేవగానే వికారంగా అనిపించడం గర్భధారణ ప్రాథమిక లక్షణం. శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల వాసనల పట్ల సున్నితత్వం పెరుగుతుంది. ఆహారం చూసినా, వండినా వాంతులు వచ్చేలా అనిపిస్తుంది. శరీరంలో 'ప్రొజెస్టెరాన్' హార్మోన్ స్థాయిలు పెరగడం వల్ల విపరీతమైన అలసట కలుగుతుంది. చిన్న పని చేసినా శక్తి కోల్పోయినట్టు అనిపించడం, రోజంతా నిద్ర వస్తున్నట్టు ఉండటం గర్భం దాల్చిన సంకేతాలు.

## లవంగం నీళ్లు తాగితే ఏం జరుగుతుందో తెలుసా?

శరీరంలో జరిగే మార్పులు ఇవే! వరుసగా పది రోజుల పాటు లవంగం నీళ్లు తాగితే ఏం జరుగుతుందో తెలుసా? శరీరంలో ఎలాంటి మార్పులు జరుగుతాయో ఇప్పుడు ఇక్కడ చదివి తెలుసుకోండి! వంటింట్లో సులభంగా దొరికే పోపు దినుసుల్లో లవంగం ప్రాముఖ్యత విభిన్నం. కేవలం సువాసన కోసమే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా లవంగాలు అద్భుతాలు చేస్తాయి. ప్రతిరోజూ ఉదయం పరగడుపున లవంగం నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. వరుసగా పది రోజుల పాటు ఈ అలవాటు చేసుకుంటే కలిగే ఫలితాలు ఇక్కడ చూడండి. వంటింట్లో సులభంగా దొరికే పోపు దినుసుల్లో లవంగం ప్రాముఖ్యత విభిన్నం. కేవలం సువాసన కోసమే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా లవంగాలు అద్భుతాలు చేస్తాయి. ప్రతిరోజూ ఉదయం పరగడుపున లవంగం నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. వరుసగా పది రోజుల పాటు ఈ అలవాటు చేసుకుంటే కలిగే ఫలితాలు ఇక్కడ చూడండి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: లవంగం నీళ్లు తాగడం వల్ల లాలాజలం ఉత్పత్తి పెరుగుతుంది. ఇది ఆహారం త్వరగా అరగడానికి సహాయపడుతుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు క్రమంగా తగ్గిపోతాయి. జీర్ణ వ్యవస్థ చురుగ్గా మారి మలబద్ధకం నివారణ అవుతుంది. లవంగం నీళ్లు తాగడం వల్ల లాలాజలం ఉత్పత్తి పెరుగుతుంది. ఇది ఆహారం త్వరగా అరగడానికి సహాయపడుతుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు క్రమంగా తగ్గిపోతాయి.



## రోడ్డు పక్కన చెరుకు రసం లోటాలు లోటాలు తాగేస్తున్నారా?



ఎన్ని నీళ్లు తాగినా సరే దాహం మాత్రం తీరదు.. రోడ్డు పక్కన కనిపించే చెరుకు రసం తాగకుండా ఉండలేం... కానీ ఆ చెరుకు రసం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువ.. అవేంటో తెలుసుకుందాం! వేసవి ఎండల నుంచి ఉపశమనం కోసం చల్లని చెరకు రసం తాగడం అందరికీ ఇష్టమే. రోడ్డు పక్కన దొరికే ఈ తాజా రసం శరీరానికి వెంటనే శక్తిని ఇస్తుంది. డీహైడ్రేషన్ వంటి సమస్యల నుండి రక్షిస్తుంది. అయితే, ఏమరపాటుగా లోటాలు లోటాలు తాగేస్తే మాత్రం నేరుగా ఆస్పత్రి పాలు కావాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ాబస్త్రుతీఝఅవ జీబఅఎవ: వేసవి ఎండల నుంచి ఉపశమనం కోసం చల్లని చెరకు రసం తాగడం అందరికీ ఇష్టమే. రోడ్డు పక్కన దొరికే ఈ తాజా రసం శరీరానికి వెంటనే శక్తిని ఇస్తుంది. డీహైడ్రేషన్ వంటి సమస్యల నుండి రక్షిస్తుంది. అయితే, ఏమరపాటుగా లోటాలు లోటాలు తాగేస్తే మాత్రం రోడ్డు పక్కన అమ్మే రసంలో మరికొన్ని భయంకరమైన కోణాలు ఉన్నాయి...దఎతీ /గభయంకరమైన బ్యాక్టీరియా: రోడ్డు పక్కన గడలను సరిగ్గా కడగకపోవడం వల్ల వాటిపై ఉండే 'కొలిఫార్మ్' బ్యాక్టీరియా రసంలో కలుస్తుంది. దీనివల్ల వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్ వంటి ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది. కేవలం చక్కెర స్థాయిలే కాదు, రోడ్డు పక్కన అమ్మే రసంలో మరికొన్ని భయంకరమైన కోణాలు ఉన్నాయి...భయంకరమైన బ్యాక్టీరియా: రోడ్డు పక్కన గడలను సరిగ్గా కడగకపోవడం వల్ల వాటిపై ఉండే 'కొలిఫార్మ్' బ్యాక్టీరియా రసంలో కలుస్తుంది. దీనివల్ల వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్ వంటి ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది.

రసంలో వాడే ఐస్ గడ్డలు ఏ నీటితో తయారయ్యాయో తెలియదు. కలుషిత నీటితో చేసిన ఐస్ వల్ల కలరా, హెపటైటిస్ వంటి కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. రసంలో వాడే ఐస్ గడ్డలు ఏ నీటితో తయారయ్యాయో తెలియదు. కలుషిత నీటితో చేసిన ఐస్ వల్ల కలరా, హెపటైటిస్ వంటి కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చెరకు రసం తీసిన 15 నిమిషాల లోపే తాగాలి. అంతకంటే ఎక్కువ సేపు బయట ఉంచితే రసం రంగు మారి విషతుల్యంగా మారుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను దెబ్బతీస్తుంది. చెరకు రసం తీసిన 15 నిమిషాల లోపే తాగాలి. అంతకంటే ఎక్కువ సేపు బయట ఉంచితే రసం రంగు మారి విషతుల్యంగా మారుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను దెబ్బతీస్తుంది. హై అలర్ట్! చెరకు రసంలో సహజ చక్కెర (సుక్రోజ్) చాలా ఎక్కువ. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచుతుంది. ఢిల్లీలోని శ్రీ బాలాజీ యాక్షన్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు డాక్టర్ సాకేత్ కాంత్ దీనిపై కీలక సూచనలు చేశారు. మధుమేహ బాధితులు – హై అలర్ట్! చెరకు రసంలో సహజ చక్కెర (సుక్రోజ్) చాలా ఎక్కువ. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచుతుంది. ఢిల్లీలోని శ్రీ బాలాజీ యాక్షన్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు డాక్టర్ సాకేత్ కాంత్ దీనిపై కీలక సూచనలు చేశారు. అదుపులో లేని మధుమేహం ఉన్నవారు దీనికి దూరంగా ఉండటమే శ్రేయస్కరం. రసంలోని చక్కెర వేగంగా రక్తంలో కలుస్తుంది.దఎతీ /గనిపుణుల సలహా: షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉన్నవారు, డాక్టర్ అనుమతితో చాలా తక్కువ పరిమాణంలో మాత్రమే తీసుకోవాలి. అదుపులో లేని మధుమేహం ఉన్నవారు దీనికి దూరంగా ఉండటమే శ్రేయస్కరం.





# జాక్వెలిన్, సుకేశ్‌లపై అభియోగాలు నమోదు చేయండి

### మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ కోర్టు ఉత్తర్వులు

న్యూఢిల్లీ: రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసు లో మోసగాడు సుకేశ్ చంద్రశేఖర్, బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్, మరో 15మందిపై అభి యోగాలు నమోదు చేయాలని ఢిల్లీ కోర్టు శనివా రం ఆదేశించింది. నిందితులందరిపైనా ప్రాథ మికంగా బలమైన సాక్ష్యాధారాలున్నా యని అదనపు సెషన్స్ జడ్జి (ఏఎస్‌జే) ప్రశాంత్ శర్మ పేర్కొన్నారు.

మనీ లాండరింగ్ చట్టంలోని సెక్షన్ 3, 4కింద వీరిపై అభియోగాలు నమోదు చేయా లన్నారు. దీంతో, ఈ కేసు విచారణ త్వరలో ప్రారంభం కానుంది. ఈ కేసులో పలుమార్లు జాక్వెలిన్‌ను ప్రశ్నించిన ఈడీ సప్లిమెంటరీ ఛార్జిషీట్‌లో మొదటిసారిగా ఆమె పేరును చేర్చింది. పింకీ ఇరానీ ద్వారా సుకేశ్ నుంచి ఆమె ఖరీదైన బహు మతులను పొందినట్లు రెండో సప్లిమెంటరీ చార్జి షీట్‌లో పేర్కొంది. సుకేశ్ నేర కార్యకలాపాలు తెలిసిన తర్వాత కూడా అతడితో జాక్వెలిన్ సంబంధాలు కొనసాగించిందని, మనీలాండరింగ్‌తో ఆమెకూ సంబంధాలున్నాయని ఈడీ ఆరోపిస్తోంది. ఆమె బాధితురాలు కాదని పేర్కొంది. ఢిల్లీ పోలీసులు సుకేశ్‌ను 2017లో అరెస్ట్ చేయగా, 2021లో ఈడీ అతడిని అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో సుకేశ్ భార్య లీనా, దీపక్ రమ్నానీ, ప్రదీప్ రమ్దానీ, బి. మోహన్‌రాజ్, అరుణ్ ముత్తు, డి.కమ్లేశ్ కొఠారి, పింకీ ఇరానీలతోపాటు మరికొందరు కూడా నిందితులుగా ఉన్నారు.

# దిల్ రాజ్ నిర్మాతగా సల్మాన్ మూవీ



పూజా కార్యక్రమాలతో ప్రారంభం

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలీవుడ్ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శు క్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా విడుదలైన ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది. షూటింగ్ ప్రారంభంపై స్పందించిన సల్మాన్ ఖాన్, ఈ భారీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌ను వచ్చే ఏడాది ఈద్ పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ నిరాశ చెందవద్దు. మీ అంచనాలకు తగ్గట్టుగానే ఈ సినిమా ఉంటుంది అని అభిమానులకు హామీ ఇచ్చారు. ప్రతి ఏడాది ఈద్ సందర్భంగా ఆయన సినిమాలు విడుదలై భారీ విజయాలు సాధించడం తెలిసిందే. ఈ సినిమాలో సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్నారు. తెలుగు చిత్రసీమలో విజయవంతమైన సినిమాలతో గుర్తింపు పొందిన వంశీ పైడిపల్లి ఈ సినిమాతో హిందీ చిత్రసీమలో అడుగుపెడుతున్నారు. సల్మాన్ ఖాన్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్, భావోద్వేగాల మేళవింపుతో కథ సిద్ధం చేసినట్లు సమాచారం. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో, ప్రేక్షకులను ఆకట్టుకునే యాక్షన్ సన్నివేశాలతో సినిమా రూపొందనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో, టాలీవుడ్ హిట్ దర్శకుడు కలయికలో వస్తున్న ఈ చిత్రం అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. ఈద్ విడుదల లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ సినిమా, సల్మాన్ ఖాన్ కెరీర్‌లో మరో విజయవంతమైన చిత్రంగా నిలుస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, గత కొన్నాళ్లుగా సల్మాన్ ఖాన్ హిట్స్ అందించలేక నిరాశలో ఉన్నారు.టాలీవుడ్ డైరెక్టర్‌తో చేస్తున్న సినిమాతో అయిన మంచి హిట్ అందుకుంటాడా అనేది చూడాలి.



# మెక్సికోలో వారణాసి సందడి

### భారతీయ పురాణగాథలకు యాక్షన్ మేళవింపు

### రాజమౌళి వీడియో వైరల్

భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో రూపుదిద్దుకుంటున్న భారీ బ్జడెట్ చిత్రం 'వారణాసి'. ఈ చిత్రం తాజాగా మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ లో సందడి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ప్రదర్శించిన ఫస్ట్ గ్లింప్స్ చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఈ వేడుకకు రాజమౌళి స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయన పంపిన ప్రత్యేక వీడియో సందేశం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. మెక్సికో అభిమానులందరికీ నమస్కారం! 'వారణాసి' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. అదొక అద్భుతమైన సాహసయాత్ర. భారతీయ పురాణ గాథలను , ప్రపంచస్థాయి యాక్షన్‌తో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అని రాజమౌళి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో మహేశ్ బాబును రాజమౌళి చూపిస్తున్న విధానంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచ ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ఒక కొత్త మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారు అని జక్కన్న భరోసా ఇవ్వడం గమనార్హం. గ్లింప్స్‌లో మహేశ్ బాబు పొడవాటి జుట్టు, రఫ్ గడ్డంతో చాలా కరుకుగా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని అక్కడి ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. దాదాపు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న 'వారణాసి' మూవీ ఇప్పుడు ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ ప్రాజెక్ట్‌గా నిలిచింది. ఈ సినిమా గురించి వచ్చే చిన్న వార్త అయినా సోషల్ మీడియాను ఊపేస్తోంది.



# 15 ఏళ్ల తర్వాత సమీరా రెడ్డి రీఎంట్రీ.. బిగ్ మూవీలో ఛాన్స్

బాలీవుడ్ నటి సమీరా రెడ్డి సుమారు 15 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇస్తుంది. 2014లో వ్యాపారవేత్త అక్షయ్ వర్దేను వివాహం చేసుకున్న సమీరా.. అంతకు ముందే సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. కృష్ణం వందే జగద్గురుం (2012) మూవీలో ప్రత్యేక గీతంలో మాత్రమే ఆమె కనిపించారు. అయితే, ఇప్పుడు సంజయ్ దత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం 'ఆఖ్రీ సవాల్'లో కీలక పాత్రలో ఆమె నటిస్తుంది. ఈ చిత్రం మే 8న విడుదల కానుంది. ఆఖ్రీ సవాల్ మూవీలో సమీరా రెడ్డి పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. తన రీఎంట్రీ గురించి తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తను నటించబోయే పాత్రల ఎంపిక విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటున్నానని సమీరా వెల్లడించింది. రొటీన్ కమర్షియల్ పాత్రల కంటే, నటనకు ఆస్కారం కల్పించే అర్థవంతమైన పాత్రలపైనే తన దృష్టి ఉంటుందని ఆమె నొక్కి చెప్పింది. ఆఖ్రీ సవాల్ చిత్రాన్ని జాతీయ అవార్డు దర్శకుడు అభిజీత్ మోహన్ వారంగ్ తెరకెక్కిస్తున్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) శతాబ్ది ప్రయాణాన్ని కథగా రాసుకుని ఈ మూవీని తీసినట్లు సమాచారం. ఇందులో సంజయ్ దత్ ప్రొఫెసర్ గోపాల్ నాదకర్ణిగా ఒక కీలకమైన పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి కుమారుడు నమాశి చక్రవర్తి పీహెచ్‌డీ విద్యార్థి పాత్రలో కనిపించబోతున్నాడు.

# సతీ లీలావతిగా వస్తున్న లావణ్య త్రిపాఠి

టాలీవుడ్ ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి మళ్లీ సినిమాలతో సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. చాలాకాలం తర్వాత ఆమె నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మెగా హీరో వరుణ్ తేజ్‌తో వివాహం, అనంతరం ఓ బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత విడుదల అవుతున్న ఈ సినిమా కావడంతో అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ చిత్రంపై మంచి బజ్ క్రియేట్ అయింది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో, దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మించిన ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. గతంలో 'భీమిలి కబడ్డీ జట్టు', 'ఎస్ఎంఎస్ (శివ మనసులో శృతి)' వంటి యూత్‌ఫుల్ చిత్రాలతో గుర్తింపు పొందిన ఆయన, ఈసారి ఒక రొమాంటిక్ రిలేషన్‌షిప్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. లావణ్య త్రిపాఠి సరసన దేవ్ మోహన్ హీరోగా నటించగా, వీరిద్దరూ భార్యాభర్తలుగా కనిపించనున్నారు. ఈ సినిమా కుటుంబ బంధాలు, దాంపత్య జీవితం, వాటిలో వచ్చే సంఘర్షణలను వినోదాత్మకంగా చూపించనుందని నిర్మాత నాగమోహన్ తెలిపారు.







# టాక్సిక్‌లో యాక్షన్ సన్నివేశాలు అదుర్స్

### దర్శకురాలు గీతూమోహన్ ప్రతిభ అద్భుతం అన్న యశ్

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్' ఈ సినిమా టీజర్ విడుదలైన నాటి నుంచి చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. 'టాక్సిక్'లోని సన్నివేశాల గురించి యశ్ ఇటీవల సినిమాకాన్ వేడుకలో మాట్లాడారు. ఈ యాక్షన్ చిత్రాన్ని ఒక మహిళా దర్శకురాలు తెరకెక్కిస్తు న్నందువల్ల సరికొత్తగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌పై ప్రశంసలు కురిపించారు. 'సాధారణంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాలు అంటే పురుష దర్శకులే బాగా చేస్తారనే భావన చాలామందిలో ఉంటుంది. కానీ, ఈ గ్యాంగ్‌స్టర్ కథను ఒక మహిళా కోణంలో చూపించడం అనేది చాలా కొత్తగా ఉంటుంది. ఇందులోని శృంగార సన్నివేశాల నుంచి యాక్షన్ సీన్స్ వరకు ప్రతి దానిలోనూ ఆమె ఆలోచనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సున్నితమైన భావాలను ఎంత హృద్యంగా చూపించారో.. యాక్షన్ సన్నివేశాలను కూడా అదే స్థాయిలో తెరకెక్కించారు. అన్నిరకాల భావోద్వేగాలను లేడీ డైరెక్టర్ ఇంత బాగా ప్రజెంట్ చేయగలరా అని ఆమెతో ప్రయాణించాకే నాకు అర్థమైంది. ఇందులోని సన్నివేశాలు గతంలో చూడనివిధంగా విభిన్నంగా ఉంటాయి. గీతూ గొప్ప రచయిత కూడా.. ఆమె నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని యశ్ అన్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. యశ్ సరసన ఐదుగురు హీరోయిన్స్ నటిస్తున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.